http://www.agnidharanews.com
# అగ్నిధార
విలువల నిప్పు కణిక
శుక్రవారం 28 మార్చి 2025
పేజీలు : 5 వెల : 5/-
Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు
సెల్ : 80088 17828

# నేను కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదు

- నేను కక్ష్య సాదింపు దిగితే... కేసీఆర్ కుటుంబం జైలులో ఉండేది
- నన్ను జైల్లో పెట్టి హింసించినా.. రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడలేదు: సీఎం రేవంత్
- 500 ఫైన్ వేసే డ్రోన్ కేసులో నన్ను చర్లపల్లి జైలులో వేశారు.
- నక్సలైట్లు, దేశ ద్రోహులు ఉండే డిటెన్షన్ సెల్‌లో నన్ను వేశారు
- నేను పడుకోకుండా రాత్రి కూడా లైట్లు వేసే వారు.
- 16 రోజులు నిద్రపోకుండా చేశారు
- నా బిడ్డ లగ్గానికి రాకుండా ఢిల్లీ నుంచి అడ్వకేట్లను తీసుకొచ్చారు.
- జైలు నుంచి ఫంక్షన్ హాల్‌కు వచ్చి...మళ్ళీ జైలుకు పోయా.
- నేను ప్రమాణ స్వీకారం చేసిన రోజే... కేసీఆర్ కుటుంబంలో ఏం జరగాలో అది జరిగింది.



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతోందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల చివరి రోజు.. గురువారం మధ్యాహ్నం సెషన్‌లో తొలుత కేటీఆర్ ప్రసంగించగా.. ఆ ఆరోపణలపై సీఎం రేవంత్ స్పందించారు. రాజకీయ కక్ష సాధింపు ఎవరిది? మీదా? నాదా?.. ఎవరైనా అనుమతి లేకుండా డ్రోన్ ఎగరేస్తే రూ.500 ఫైన్ విధిస్తారు. కానీ, డ్రోన్ ఎగరేశానని బీఆర్ఎస్ హయాంలో నాపై కేసు పెట్టారు. అధికారం అడ్డుపెట్టుకుని ఎంపీగా ఉన్న నన్ను చర్లపల్లి జైల్లో పంపారు. నన్ను జైల్లో ఉంచి చిత్రహింసలకు గురి చేశారు. నక్సలైట్లు, దేశ ద్రోహులు ఉండె డిటెన్షన్ సెల్‌లో పార్లమెంట్ సభ్యుడినైన నన్ను వేశారు. నేను పడుకోకుండా రాత్రిళ్లు లైట్లు వేశారు. జైల్లో 16 రోజులు నిద్రలేని రాత్రులు గడిపా. .. చర్లపల్లి జైలు నుంచి నా బిడ్డ లగ్నపత్రిక రాసుకోవడానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. నా బిడ్డ లగ్గానికి రాకుండా ఢిల్లీ నుంచి అడ్వకేట్‌లను

- మిగతా3లో



## తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది

- అప్పులు తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి
- ప్రభుత్వం పరిస్థితి అప్పుల అప్పారావు, రొటేషన్ చక్రవర్తిలా ఉంది
- అప్పుల పరిస్థితికి మొదటి ముద్దాయి బీఆర్ఎస్, రెండో ముద్దాయి కాంగ్రెస్
- బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్

అప్పులు తీర్చేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పరిస్థితి అప్పుల అప్పారావు,

- మిగతా3లో

## ఒకరు సహాయ మంత్రి.. ఇంకొకరు నిస్సహాయ మంత్రి



- అసెంబ్లీలో కేటీఆర్ సెటైర్లు
- పురావస్తు శాఖ చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వం, గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉంది
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కేంద్రాన్ని ఒక్క మాట కూడా అనడం లేదు
- 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి వేగంగా జరిగింది
- బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధిని సాధించింది

హైదరాబాద్

మాకు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది నిజమే. కానీ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నానే. పురావస్తు శాఖ చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వం, గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉంది. మరి కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కేంద్రాన్ని ఒక్క మాట కూడా అనడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడారు. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి వేగంగా జరిగింది. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధిని సాధించింది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రాష్ట్రం పేరు ఎక్కడా

- మిగతా3లో



## భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..

- బంగ్లా తాత్కాలిక అధినేతకు ప్రధాని మోదీ లేఖ..
- యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస
- ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు
- మన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది వేసిన మన ఉమ్మడి చరిత్ర, త్యాగాలకు ఈ రోజు నిదర్శనంగా నిలుస్తుంది
- బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం స్ఫూర్తి మన సంబంధానికి మార్గదర్శక కాంతిలా కొనసాగుతోంది

## భూముల వేలాన్ని ఆపేయాలి

- భవిష్యత్ తరాల అవసరాల కోసం భూముల వేలాన్ని ఆపేయాలి
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ..
- పర్యావరణానికి ఉపయోగపడే భూములను ప్రభుత్వ నిర్వహణ, అప్పుల కోసమో వేలం వేయొద్దు
- పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- 'మనం బ్రతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములు అమ్మొద్దు
- అందుకోసం ఈ 400 ఎకరాల స్థలం ఉపయోగపడుతుంది



ఢిల్లీ

తెలంగాణలో రాజకీయం మరోసారి ఆసక్తికరంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తాజాగా లేఖ రాశారు. ఈ లేఖలో ప్రభుత్వ భూముల అమ్మకం గురించి ముఖ్యంగా ప్రస్తావించారు. రంగారెడ్డి జిల్లాలోని 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలిపేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలో.. 'ఆర్థిక వనరుల సమీకరణ పేరిట రంగారెడ్డి

- మిగతా3లో




## వరల్డ్ నెంబర్ వన్ కుబేరుడిగా మళ్లీ ఎలాన్ మస్క్

- ఎలాన్ మస్క్ నికర సంపద విలువ రూ.35 లక్షల కోట్లు
- టెస్లా షేర్ల పెరుగుదలే ప్రధాన కారణం
- ట్రంప్ మళ్లీ పగ్గాలు చేపట్టాక అమెరికన్ బిలియనీర్ల సంపద వృద్ధి
- మస్క్ నికర విలువ 82% పెరిగి మొత్తం సంపద 420 బిలియన్ డాలర్లకు చేరుకుందని ఒక నివేదిక

# కేసుల ఉచ్చులో మాజీలు

- బీఆర్ఎస్‌లో ఎవరినీ కదిలించినా ఇవే మాటలు
- పార్టీ అగ్రనాయకులైన కేసీఆర్, కేటీఆర్ అరెస్టు తప్పదని కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వంలోని పెద్దలు తరచూ ప్రకటనలు
- ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితాన్ని గడిపి బెయిల్ పై బయటికి వచ్చారు
- ఆ పార్టీకి, ఆ కుటుంబానికి ఎంతో దగ్గరగా ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేల అరెస్టు, ఆస్తుల జప్తుపై ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది.



హైదరాబాద్

కేసులు.. బెయిల్‌లు.. కోర్టులు.. పిటీషన్లు.. ఇప్పుడు బీఆర్ఎస్ లో ఎవరినీ కదిలించినా ఇవే మాటలు. పార్టీ అగ్రనాయకులైన కేసీఆర్, కేటీఆర్ అరెస్టు తప్పదని కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వంలోని పెద్దలు తరచూ ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితాన్ని గడిపి బెయిల్ పై బయటికి వచ్చారు. ఆ పార్టీకి, ఆ కుటుంబానికి ఎంతో దగ్గరగా ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేల అరెస్టు, ఆస్తుల జప్తుపై ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది.సీఎంఆర్ ధాన్యాన్ని దారి మళ్లించి పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడినట్లు బోధన్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై రెవెన్యూ రికవరీ యాక్టు నమోదు అయింది. నేడో రేపో ఆయన ఆస్తులను అటాచ్ చేసుకునే అవకాశం ఉందట. ఇప్పటికే షకీల్ పరారీలో ఉన్నారు. సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టించారని

- మిగతా3లో



## రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తాడు

- ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ సంచలన వ్యాఖ్యలు
- ఆయన మరణంతో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కూడా ముగుస్తుంది
- పుతిన్ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారంటూ గతకొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే.
- యుద్ధం ఆపేందుకు రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి

# భార్య అలా బెదిరించినా సరే విడాకులు తీసుకోవచ్చు!



**ముంబై:** విడాకులు తీసుకోవడానికి సంబంధిత చట్టాలు.. అందులోని సెక్షన్లు కారణాలేంటన్నదానిపై స్పష్టత ఇచ్చాయి. అయితే సందర్భం దొరికినప్పుడల్లా ఆ సెక్షన్ల విస్తృత పరిధిపై తమ తీర్పులు.. ఆదేశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుంటాయి న్యాయస్థానాలు. ఈ క్రమంలోనే తాజాగా విడాకులకు సంబంధించిన బాంబే హైకోర్టు ఓ సంచలన తీర్పు వెల్లడించింది.

జీవిత భాగస్వామి ఇద్దరిలో ఎవరైనా సరే బలవన్మరణానికి పాల్పడతానని బెదిరించినా.. లేదంటే అలాంటి ప్రయత్నం చేసినా.. అది హింస కిందకే వస్తుందని, హిందూ వివాహ చట్టం, 1955 లోని సెక్షన్ 13(1) ప్రకారం విడాకులు మంజూరు చేయొచ్చని బాంబే హైకోర్టు తీర్పు వెల్లడించింది. తన భార్య ఆత్మహత్య చేసుకుంటానం టోందని.. తనను,తన కుటుంబాన్ని జైలుకు పంపిస్తానని బెదిరిస్తోందని ఓ వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. ఇక ఆమెతో కలిసి కాపురం చేయలేనని.. తనకు విడాకులు మంజూరు చేయాలని ఫ్యామిలీ కోర్టును కోరాడు. అక్కడి అతనికి ఊరట దక్కగా.. ఆ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయిం చింది. ఆమె కేవలం తాను చనిపోయి భర్త కుటుంబాన్ని జైలుకు పంపిస్తానని మాత్రమే బెదిరించడం లేదు.. బలవన్మరణానికి పాల్పడతానని చెబుతోంది కూడా. జీవిత భాగస్వాముల్లో ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే అది అవతలి వాళ్లను హింసించడమే అవుతుంది. కాబట్టి విడాకులు మంజూరు చేయొచ్చు అని బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ న్యాయమూర్తి ఆర్ఎం జోషి తీర్పు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన సదరు వ్యక్తికి 2009లో వివాహం జరిగింది. ఆ జంటకు ఓ పాప. అయితే భార్య తరపు బంధువుల రాకతో తమ కాపురం కుప్పకూలిందని విడాకుల పిటిషన్‌లో పేర్కొన్నాడతను. గర్భంతో ఉన్న భార్య తనను వీడి వెళ్లిపోయిందని.. అప్పటి నుంచి తిరిగి రాలేదు. అయితే కొంతకాలం తర్వాత తప్పుడు కేసులతో ఆమె అతన్ని బెదిరించసాగింది. ఈ క్రమంలోనే సూసైడ్ చేసుకుని.. ఆ నేరాన్ని భర్త కుటుంబంపై నెట్టేస్తానని బెదిరించింది. ఇందుకు సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలను కోర్టుకు సమర్పించిన భర్త చివరకు ఫ్యామిలీ కోర్టు నుంచి కిందటి నెలలో విడాకులు పొందగలిగాడు. భార్య ఆ తీర్పును సవాల్ చేయగా.. బాంబే హైకోర్టు తాజాగా ఆ తీర్పును సమర్థించింది.

# భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..



షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. అందులో ఏముందంటే..

**భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..**

బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్ లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇంకా ఆ లేఖలో ఏముందంటే, "బంగ్లాదేశ్ జాతీయ దినోత్సవం సందర్భంగా మీకు, బంగ్లాదేశ్ ప్రజలకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. మన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది వేసిన మన ఉమ్మడి చరిత్ర, త్యాగాలకు ఈ రోజు నిదర్శనంగా నిలుస్తుంది. బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం స్ఫూర్తి మన సంబంధానికి మార్గదర్శక కాంతిలా కొనసాగుతోంది. ఇది బహుళ విధాలుగా వృద్ధి చెంది మన ప్రజలకు స్పష్టమైన ప్రయోజనాలను కలిగించింది. శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ఉమ్మడి ప్రయోజనాలు, ఆందోళనలు పరస్పరం భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లేందుకు మేం కట్టుబడి ఉన్నాం" అని రాశారు.

**ఇండియాతో మైత్రికి బంగ్లా తహతహ..**

షేక్ హసీనా బంగ్లాదేశ్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినప్పటి నుంచి ఆ దేశంలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగాయి. ఈ దాడులను భారత్ ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ ఆందోళనలు వ్యక్తంచేస్తుండటంతో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పలుచబడ్డాయి. అయినప్పటికీ భారత్- బంగ్లా మైత్రిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇందులో భాగంగానే బంగ్లాదేశ్ విదేశాంగశాఖ సలహాదారు ఏప్రిల్ 3-4 మధ్య థాయ్‌లాండ్‌లో జరగనున్న ఏడు దేశాల 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' (బిమ్‌స్టెక్) సమావేశంలో మోదీతో యూనస్ ద్వైపాక్షిక భేటీ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

# 'నేను పెళ్లి చేసుకోలేదు.. బతికిపోయా'

## మీరట్ ఘటనపై బాగేశ్వర్ బాబా

**లక్నో:** 'థ్యాంక్ గాడ్. నేను పెళ్లి చేసుకోలేదు. లేదంటే'.. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్య కేసుపై బాగేశ్వర్ బాబాగా ప్రచారంలో ఉన్న ధీరేంద్ర కృష్ణ శాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రేమించి పెళ్లాడిన భర్త సౌరభ్ రాజ్‌పుత్‌ను ప్రియుడు సాహిల్ సాయంతో కట్టుకున్న భార్య ముస్కాన్ దారుణంగా హత్య చేసి,ముక్కలు చేసిన ఘటన సంచలనం సృష్టించింది. తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే నెపంతో ప్రియుడితో కలిసి భర్త అడ్డు తొలగించుకుంది. అనంతరం, ప్రియుడి సాయంతో ముస్కాన్ తన భర్త సౌరభ్ రాజ్ మృతదేహాన్ని 15 ముక్కలుగా నరికి శరీర భాగాన్ని బులుగు రంగు ప్లాస్టిక్ డ్రమ్ములో దాచి పెట్టి పైన సిమెంటుతో కప్పిపెట్టారు. దారుణం వెలుగులోకి రావడంతో పోలీసులు నిందితుల్ని కటకటాల్లోకి నెట్టారు. ఈ నేపథ్యంలో సౌరభ్ రాజ్ ఘటనపై ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధీరేంద్ర కృష్ణ శాస్త్రి స్పందించారు. ప్రియుడి సాయంతో భర్తను హతమార్చిన ఘటనను ఉదహరించారు. 'ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. తల్లి దండ్రులు వారి పిల్లల్ని సరిగ్గా పెంచలేదు. వారి పెంపకంలో లోపాలు కనిపిస్తున్నాయి. అందుకే తల్లిదండ్రులు వారి పిల్లలకు విలువల్ని నేర్పించాలి. ఇందుకోసం శ్రీరామ చరిత్మానస్ బోధనలను పాటించాలని సూచించారు. 'ప్రస్తుతం మనదేశంలో బ్లూ డ్రమ్ బాగా పాపులరైంది. చాలా మంది భర్తలు షాక్‌లో ఉన్నారు. థ్యాంక్ గాడ్.నేను పెళ్లి చేసుకోలేదు' అని నవ్వుతూ ప్రతిస్పందించారు. మీరట్ ఘటన దురదృష్టకరం. క్షీణిస్తున్న కుటుంబ వ్యవస్థ, పాశ్చాత్య సంస్కృతి, వివాహిత స్త్రీ,



పురుషుల వ్యవహారాలు కుటుంబాలను నాశనం చేస్తున్నాయి. అందుకే ఉన్నతవంతమైన కుటుంబాన్ని నిర్మించేందుకు ప్రతి భారతీయుడు శ్రీరామచరిత్మానస్‌ను ఆచరించాలని కోరారు.

## మూడు మార్గాల్లో ఆర్ఆర్‌టీఎస్ సేవలు

**చెన్నై:** రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా, గంటకు 160 కి.మీ హైస్పీడ్‌తో పరుగులు తీసే రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ (ఆర్ఆర్‌టీఎస్) మార్గాల అభివృద్ధికి సాధ్యాసాధ్యాలపై నివేదిక సిద్ధం చేసేందుకు చెన్నై మెట్రోరైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) టెండర్లు ఆహ్వానించింది. రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ఈ నెల 14న ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో.. విస్తృతమైన పట్టణీకరణ పరిగణలోకి తీసుకొని అతి వేగంతో కూడిన రైలు రవాణా అభివృద్ధి చేసేలా సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయనున్నట్లు ప్రకటించారు. ఆ ప్రకారం, చెన్నై-దిండివనం-విల్లుపురం, చెన్నై-కాంచీపురం-వేలూరు కోయంబత్తూర్-తిరుప్పూర్-ఈరోడ్-సేలం తదితర మూడు మార్గాల్లో సీఎంఆర్ఎల్ సర్వే చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో, ఆర్ఆర్‌టీఎస్ రైలు రవాణా



సేవల సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి నివేదిక అందించే సంస్థ ఎంపికకు సీఎంఆర్ఎల్ టెండర్లు ఆహ్వానించింది. చెన్నై-చెంగల్పట్టు మీదుగా దిండివనం వరకు 160 కి.మీ వేగంతో ఆర్ఆర్‌టీఎస్ రైలు నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అలాగే, చెన్నై-కాంచీపురం మార్గంగా వేలూరుకు 160 కి.మీ వేగంతో, కోవై నుంచి తిరుప్పూర్, ఈరోడ్ మీదుగా సేలంకు హైస్పీడ్ రైళ్లు నడుపనున్నారు. కాగా, గంటకు అధికంగా 160 కి.మీ వేగంతో వెళ్లేలా ఆర్ఆర్‌టీఎస్ రవాణా ఢిల్లీ-మీరట్ మధ్య అందుబాటులో ఉంది.

## యూట్యూబర్స్, రీల్స్ చేసే వారికి షాకింగ్ న్యూస్.. అక్కడికి నో ఎంట్రీ..



ప్రపంచంలో ఎక్కడా దొరకని సోషల్ మీడియా సరుకు మన భారతదేశంలోనే దొరుకుతుంది. పూసలు అమ్ముకునే వారిని, బిచ్చగత్తెను కూడా సెలెబ్రిటీని చేసే సత్తా మన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఉంది. ఓ సెల్‌ఫోన్ చేతిలో పట్టుకుని.. ఎక్కడ పడితే అక్కడ.. ఎవర్ని పడితే వారిని వీడియోలు తీసేస్తూ ఇన్‌ఫ్లుయెన్సర్లు రచ్చ చేస్తూ ఉన్నారు. వ్యూస్, లైకుల కోసం ఆఖరికి గుళ్లను కూడా వదలటం లేదు. వీడియోలు తీసే నెపంతో పవిత్ర స్థలాల్లో కూడా పిచ్చి పిచ్చి పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాలు కేధార్‌నాథ్-బద్రీనాథ్ సంచలన నిర్ణయం తీసుకున్నాయి. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు గుడి ప్రాంగణంలోకి అనుమతి నిషేధించాయి. మరికొన్ని రోజుల్లో చార్ ధామ్ యాత్ర మొదలవుతుంది. ఏప్రిల్ 3 అక్షయ తృతీయ సందర్భంగా గంగోత్రి, యమునోత్రి గుడి తలుపులు తెరుకుంటాయి. అప్పటినుంచి చార్ ధామ్ యాత్ర మొదలవుతుంది. మే 2వ తేదీన కేధార్‌నాథ్ గుడి తలుపులు తెరుచుకుంటాయి. అనంతరం మే 4వ తేదీన బద్రీనాథ్ గుడి తలుపులు తెరుచుకుంటాయి. ఈ నేపథ్యంలోనే పూర్తి స్థాయి చార్ ధామ్ యాత్ర మొదలవుతుంది. యాత్రకు వచ్చే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల విషయంలో కేధార్‌నాథ్-బద్రీనాథ్ పండ సమాజ్ కఠినంగా వ్యవహరించాలని భావిస్తోంది. గుడి ప్రాంగణంలోకి వారికి అనుమతి నిషేధించింది. ఎవరైనా గుడి ప్రాంగణంలో వీడియోలు తీస్తూ కనిపిస్తే.. దర్శనం అవ్వకుండానే వెనక్కు పంపేస్తామని స్పష్టం చేసింది. ఏప్రిల్ 30 నుంచి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై నిషేధం ఉంటుంది. ఈ కొత్త రూలుకు సంబంధించి కేధార్‌నాథ్-బద్రీనాథ్ పండ సమాజ్ ప్రభుత్వంతో చర్చించింది. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించింది. ఇక, యాత్ర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండానికి అన్ని ఏర్పాట్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. యాత్ర జరిగే మొత్తం 10 కిలోమీటర్ల పరిధిలో పోలీస్ పహారా ఉండనుంది. పోలీసులు బైకులపై తిరుగుతూ భక్తుల యోగక్షేమాలు తెలుసుకుంటారు. అవసరమైన వారికి సాయం చేస్తారు. చార్ ధామ్ యాత్ర కోసం కేవలం ఆరు రోజుల్లో 9 లక్షల మంది భక్తులు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

## రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తాడు



**న్యూ ఢిల్లీ :** ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ షాకింగ్ కామెంట్స్ చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తాడంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మరణంతో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కూడా ముగుస్తుందంటూ వ్యాఖ్యానించారు. పారిస్‌లో బుధవారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం అనంతరం జెలెన్‌స్కీ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అతను (పుతిన్‌ను ఉద్దేశిస్తూ) త్వరలో చనిపోతాడు. ఇది నిజం. ఆయన మరణంతో రెండు దేశాల మధ్య యుద్ధం ముగుస్తుంది' అని విలేకరులతో జెలెన్‌స్కీ అన్నారు. పుతిన్ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారంటూ గతకొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రచారం నేపథ్యంలో జెలెన్ స్కీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.మరోవైపు ఇరుదేశాల మధ్య శాంతి నెలకొనడం రష్యాకు ఇష్టం లేదని జెలెన్‌స్కీ ఈ సందర్భంగా ఆరోపించారు. యుద్ధం ఆపేందుకు రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని ప్రపంచ దేశాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, అమెరికా ప్రతిపాదించిన పాక్షిక కాల్పుల విరమణకు ఉక్రెయిన్ ఇప్పటికే ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ విషయంలో రష్యాను ఒప్పించేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అమెరికా ప్రతినిధులు సౌదీ అరేబియా వేదికగా రష్యాతో చర్చలు జరుపుతున్నారు.

## వరల్డ్ నెంబర్ వన్ కుబేరుడిగా మళ్లీ ఎలాన్ మస్క్



ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్ తిరిగి తన స్థానాన్ని కైవసం చేసుకున్నారు. టెస్లా స్టాక్ విలువ పెరగడంతో ఎలాన్ మస్క్ సంపద 82 శాతం వృద్ధి చెంది 420 బిలియన్ డాలర్లకు (రూ.35 లక్షల కోట్లకు) చేరుకుంది. హురూన్ రిచ్ లిస్ట్ ప్రకారం టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఐదేళ్లలో నాలుగోసారి ప్రపంచ కుబేరుల జాబితాలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. టెస్లా, స్పేస్ఎక్స్ అధిపతిగా ఉన్న 53 ఏళ్ల మస్క్ నికర విలువ 82% పెరిగి మొత్తం సంపద 420 బిలియన్ డాలర్లకు చేరుకుందని ఒక నివేదికలో పేర్కొంది. టెస్లా షేర్ ధర పెరగడం వల్లనే ఇది సాధ్యమైంది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత అమెరికా బిలియనీర్ల సంపద పెరగడంలో ఆశ్చర్యమేమీ లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ హయాంలో మార్కెట్ పుంజుకోవడంతో మస్క్ సంపద భారీగా పెరిగింది. దీని ద్వారా చాలామంది అమెరికన్ టెక్నాలజీ దిగ్గజాలు లాభపడ్డారు. వీరిలో పీటర్ థీల్ వంటి సహచరులు కూడా ఉన్నారు. థీల్ ఆర్థిక హోల్డింగ్స్ 67% పెరిగి 14 బిలియన్ డాలర్లకు చేరగా, మస్క్ 400 బిలియన్ డాలర్లకు పైగా వ్యక్తిగత సంపదను కలిగి ఉన్న వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ట్రంప్ ఎన్నికల విజయంతో పెట్టుబడిదారుల నమ్మకం పెరగడంతో టెస్లా షేర్ విలువ పెరిగిందని హురూన్ నివేదిక పేర్కొంది. ఇటీవల ఎలాన్ మస్క్ సంపదలో హెచ్చుతగ్గులు చోటు చేసుకున్నాయి. 2025 జనవరి 15, తర్వాత అతని నికర విలువ దాదాపు 100 బిలియన్ డాలర్లు తగ్గింది. టెస్లా మార్కెట్ విలువ 700 బిలియన్ డాలర్లు తగ్గడంతో ఈ నష్టం వాటిల్లింది. చైనా ఎలక్ట్రిక్ వాహన తయారీదారుల నుంచి పెరుగుతున్న పోటీ, మస్క్ రాజకీయ ప్రకటనలపై వినియోగదారుల నుంచి వ్యతిరేకత రావడంతో పెట్టుబడిదారులు ఆందోళన చెందారు. అయినప్పటికీ, మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇటీవల కాలంలో ఇతర అమెరికన్ బిలియనీర్లు కూడా భారీగా సంపదను కూడగట్టుకున్నారు. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్, అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్, ఎన్విడియా సీఈఓ జెన్సెన్ హువాంగ్ కూడా ఒక్కొక్కరు 80 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ సంపదను కూడగట్టుకున్నారు.

# ఒకరు సహాయ మంత్రి.. ఇంకొకరు నిస్సహాయ మంత్రి

-మొదటిపేజీ తరువాయి



వినపడలేదు. అధికారంలోకి ఎవరు వచ్చినా రాష్ట్రాభివృద్ధే మాకు ముఖ్యం.తెలంగాణా పథకాలను కేంద్రం కాపీ కొట్టింది. రాష్ట్రానికి ఎన్నోసార్లు కేంద్రం అన్యాయమే చేసింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఏంటి? మాకు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది నిజమే. కానీ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నానే. 2014 నుంచి కేంద్రంతో సఖ్యతతో ఉండి రాష్ట్రానికి నిధులు తెచ్చుకునే ప్రయత్నం చేశాం. ట్యాక్స్ రూపంలో రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళ్లే నిధులు ఎక్కువ.. రాష్ట్రానికి వచ్చేది తక్కువ. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది దానిపై భట్టి విక్రమార్క ఒక్క మాట అనలేదు. 8 ప్లస్ 8 16కావాలి...కానీ తెలంగాణలో గుండు సున్నా అయింది. భారత జాతిని సాధుతున్న రాష్ట్రంలో తెలంగాణ టాప్ ఫైవ్‌లో ఉంది. పురావస్తు శాఖలో చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఒక్కరూ మాట్లాడలేదు. ఒక్క విభజన హామీ నెరవేర్చలేదు.

**కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగింది**

తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు...ఒకరేమో సహాయ మంత్రి, ఇంకొకరు నిస్సహాయమంత్రి. హైదరాబాద్ మెట్రో, అదిలాబాద్ వెనుకబడిన ప్రజలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ధర్మంతో కూడిన రాజకీయాలు చేయాలి తప్ప.. రాజకీయాల్లోకి ధర్మాన్ని లాగొద్దు. దేశం కోసం ధర్మం కోసం అనే వాళ్ళు వేములవాడ, కొండగట్ట, ధర్మపురి, భద్రాచలం ఆలయాలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. మహాకుంభ మేళాకు కేంద్రం 2100 వంద కోట్లు ఇచ్చింది. వన్ ట్రిలియన్ ఎకానమీ 2030 వరకు ఎలా సాధిస్తారో చెప్పాలి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కొటేషన్స్‌కు మాత్రమే పరిమితం అయ్యాయి. గత బడ్జెట్‌లో ఇండ్ల లెక్కలు 6లక్షలు అన్నారు.. ఈ సారి 5లక్షలు అంటున్నారు. కేంద్రంతో సఖ్యత అంటున్నారు..మరి ఏం సాధించారో చెప్పాలి. మా ప్రభుత్వం పోగానే ల్యాండ్ క్యూజర్లు కొన్నారని విమర్శలు చేశారు. అప్పటి ప్రభుత్వం కొనుగోలు చేసిన కార్లను ఇప్పుడు సీఎం,మంత్రులు వినియోగిస్తున్నారని' అన్నారు.

తొలి సంతకం నేనే చేస్తా.. అవయవదానానికి ముందుకొచ్చిన కేటీఆర్

అసెంబ్లీ సాక్షిగా అవయవదానానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుకొచ్చారు. అవయవదానం బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా సభలో తాను అవయవ దానానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. మనం లక్షలాది మంది ప్రజలకు ప్రతినిధులం. మనం అందరికీ ఆదర్శంగా నిలవాలి" అంటూ కేటీఆర్ పిలుపునిచ్చారు. మన నియోజకవర్గాల్లో కూడా అవయవదానం అంశంలో చైతన్యం తీసుకురావాలన్న కేటీఆర్.. ప్రజలందరికీ దీనిపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ మేరకు ఆలోచన ఉన్న సభ్యులు ముందుకు వస్తే శాసన సభ ప్రాంగణంలోనే సంతకాల సేకరణ చేపడదామని స్పీకర్‌కు కేటీఆర్ సూచించారు. అందరి కంటే ముందు తానే సంతకం చేస్తానని సభలో కేటీఆర్ ప్రకటించారు. అవయవ దానం అనేది గొప్ప మానవీయ చర్య. ఇది మరింత మందికి జీవితాన్ని ప్రసాదిస్తుందని కేటీఆర్ అన్నారు.

ఎంతో ఉపయోగకరం.. అభినందనలు: హరీష్‌రావు

అవయవదానం బిలుపై చర్చ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అవయవదానంపై పెట్టిన బిల్లు ఎంతో ఉపయోగకరమని.. అభినందనలు తెలుపుతున్నామన్నారు. నాకున్న సమాచారం మేరకు ఈరోజు వరకు 3724 మంది అవయవదానం కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారు. ఈ రోజు పెట్టిన బిల్లు వీరందరికీ ఎంతో ఊరట చెందే విషయం. ఈ బిల్లు ద్వారా గ్రాండ్ పేరెంట్స్, గ్రాండ్ చిల్డ్రన్‌కు అవయవదానం చేసే అవకాశం కలుగుతుంది. అదేవిధంగా స్వాప్ ద్వారా పరస్పరం అవయవ దానం చేసుకునే అవకాశం కలుగుతుంది. అవయవాల మార్పిడి దందా చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవచ్చు" అని ఆయన చెప్పారు.

..ఇప్పటివరకు బ్రెయిన్ డెడ్ అయిన విషయాన్ని న్యూరో ఫిజీషియన్లు మాత్రమే నిర్ధారించే వారు. ఈ బిల్లు ద్వారా డాక్టర్లందరూ నిర్ధారణ చేసే అవకాశం కల్పించారు. దీంతో త్వరగా నిర్ధారణ చేసి, అవయవ దానం చేసే అవకాశం కలుగుతుంది. జీవన్ దాన్ ప్రోగ్రాం విజయవంతంగా జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 189 అవయవ మార్పిడులు మాత్రమే జరిగితే. బీఆర్ఎస్ పాలనలో 2014లో 233, 2015లో 364, 2016లో 563, 2017లో 573, 2018లో 469, 2019లో 257, 2020లో 616, 2021లో 716, 2022లో 729, 2023లో 725 అవయవ మార్పిడులను జరిపాం. దేశంలో అత్యధిక అవయవదానాలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణను నిలిపాం.

తెలంగాణ రాష్ట్రం అనేక అవార్డులు కూడా పొందింది. ఒకపుడు అవయవదానానికి అమెరికా, లండన్ వెళ్లాల్సి వచ్చేది. బీఆర్ఎస్ హయాంలో నిమ్స్, ఉస్మానియా, గాంధీ లాంటి ప్రభుత్వాసుపత్రుల్లో 609 అవయవమార్పిడి చికిత్సలు జరిగాయి. అవయవమార్పిడి ఖరీదైన చికిత్స, పేదోళ్లు చేసుకోలేరు అనుకుంటారు, కానీ, కేసీఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ కింద 577 అవయవమార్పిడిలు చేశాం. 20 లక్షల ఖర్చయ్యేవి నయాపైసా ఖర్చు లేకుండా ప్రభుత్వాసుపత్రుల్లో చేశాం. సంవత్సరం పాటు మందులు కూడా ఇచ్చాం. కుటుంబీకులు త్వరగా నిర్ణయం తీసుకుంటే ఎక్కువ మందికి మేలు జరుగుతుంది" అని హరీష్‌రావు వివరించారు.

# భూముల వేలాన్ని ఆపేయాలి

-మొదటిపేజీ తరువాయి

జిల్లా, శేరిలింగంపల్లి మండలం, కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25(పి)లో ఉన్న 400 ఎకరాల ప్రభుత్వ భూమిని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలికసదుపాయాల సంస్థ ద్వారా వేలం వేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గతంలో మీరు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భవిష్యత్తు తరాలను, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా మాట్లాడారు. 'మనం బ్రతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములు అమ్మొద్దు, ఒకవేళ ప్రభుత్వ భూములను అమ్మితే భవిష్యత్తులో ప్రజల అవసరం కోసం ఏదైనా నిర్మించాలన్నా, ప్రభుత్వ ఆసుపత్రులు కానీ, విద్యాలయాలు కానీ, చివరకు చచ్చిపోతే స్మశానాలకు కూడా భూమి లేని పరిస్థితి ఉంటుంది' అని గతంలో మీరు మాట్లాడిన మాటలను ఈ సందర్భంగా ఒకసారి గుర్తు చేస్తున్నాను. నేడు మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమికి ఆనుకుని జీవవైవిధ్యానికి నెలవైన అనేక వృక్షజాలం, జంతుజాలం, సరస్సులు ఉన్నాయి. ఇందులో 734 వృక్ష జాతులు, 220 పక్షి జాతులతో సహా నెమళ్లు, వలస పక్షులు, మచ్చల జింకలు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పందులు, కొండ చిలువలు, భారతీయ నక్షత్ర తాబేళ్లు వంటి వైవిధ్య భరితమైన జీవజాతులు, మష్రూమ్ రాక్ తో సహా సహజసిద్ధంగా ఏర్పడి ఎంతో ఆకర్షణీయంగా ఉండే రాళ్ల అమరికలెన్నో ఉన్నాయని అనేకమంది ప్రముఖులు తెలియజేస్తున్నారు. మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమి అటవీశాఖ పరిధిలోకి రానప్పటికీ చుట్టూ పచ్చని చెట్లతో, వైవిధ్యమైన జీవజాతులతో కూడిన ఈ భూమి నగరానికి ఊపిరులూదే ఒక ఆక్సిజన్ వనరుగా ఉంది. అలాంటి ఈ భూమిని కాంక్రీట్ నిర్మాణాలతో నింపేస్తే, భూమిలో నీటివనరులు తగ్గిపోయి, ఆయా జీవజాతులకు నష్టం జరిగి, పర్యావరణానికి, నగరానికి పెద్దఎత్తున ముప్పు చేకూరే అవకాశం ఉంది. పర్యావరణానికి మీరు చేయబోయే ఈ నష్టం తిరిగి పూడ్చలేనిది. ముఖ్యంగా ఈ భూమి పరిధిలో ఉన్న భారతీయ నక్షత్ర తాబేళ్ళకు, వాటి ఆవాసాలకు ముప్పు



పొంచి ఉండటం ఆందోళనకరం. వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1972 లోని షెడ్యూల్ %×ఎ% కింద భారతీయ నక్షత్ర తాబేళ్ళు సంరక్షించవలసిన జీవజాతుల కిందకు వస్తాయి. ఈ చట్టం కింద ఆయా జీవజాతుల సంరక్షణతోపాటు, వాటి ఆవాసాలను కూడా సంరక్షించాలి. ఈ నక్షత్ర తాబేళ్ళు 2016 నుంచి %×ఖజచీ% (ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్) లో దుర్బలమైన జాబితాలో చేర్చబడి ఉన్నాయి. అంటే, ఇది అంతరించిపోతున్న వాటి జీవజాతిని సూచిస్తుంది. అంతేకాకుండా ఈ నక్షత్ర తాబేళ్ళు 2019 నుంచి అంతర్జాతీయ వాణిజ్యంలో అంతరించిపోతున్న వృక్ష, జంతుజాలం - కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్ డేంజర్డ్ స్పీసిస్ ఆఫ్ వైల్డ్ ఫ్లోరా %డ% ఫానా) కన్వెన్షన్ యొక్క అపెండిక్స్-%×% లో కూడా చేర్చబడి ఉన్నాయి.

అంటే ఆయా జీవజాతులకు అంతర్జాతీయ వాణిజ్యం నుంచి అత్యున్నత స్థాయిలో రక్షణ కూడా కల్పించబడి ఉంది. కాబట్టి, వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1972 నిబంధనల ప్రకారం ఇప్పుడు మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న 400 ఎకరాల భూమిని, దానిని ఆనుకుని ఉన్న 800 ఎకరాల భూమిని కలిపి జాతీయ ఉద్యానవనంగా ప్రకటించే అవకాశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించాలి. నగరంలో ఒకప్పుడు అడవులను, కొండలను తలపించే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాలు పట్టణీకరణ కారణంగా ఒక కాంక్రీట్ అడవిలాగా మారిపోయి సహజసిద్ధమైన వాటి స్వరూపాన్ని కోల్పోయాయి. ఆయా ప్రాంతాలలో ఎక్కడా ఒక చెట్టును, పుట్టను, కొండను వదలకుండా మొత్తం కాంక్రీట్ నిర్మాణాలతో నింపేశారు. ఇవి చాలవన్నట్లు ఆర్థిక వనరుల పేరిట ఇప్పుడు పర్యావరణ వైవిధ్యంలో భాగమైన భూములను కూడా కాంక్రీట్ అడవులుగా మార్చడం స్థానికంగా నివసిస్తున్న ప్రజలు, ఆ భూమికి పక్కనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో చదువుతున్న విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు ఇలా ఎవరికీ కూడా ఆమోదయోగ్యం కాదు. ఇప్పటికే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో పచ్చదనం పూర్తిగా తగ్గిపోతోంది, ఖాళీ స్థలాలు అనేక కారణాలతో కనుమరుగవుతున్నాయి. నగరంలో ఆట స్థలాలు, వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు, పర్యావరణ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నవి. భవిష్యత్తు తరాల కోసం కొంతైనా ఈ స్థలాలను రక్షించవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నది. కావున, ప్రభుత్వ భూముల అమ్మకంపై గతంలో మీరు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు కట్టుబడి ఉంటారని, సహజసిద్ధంగా ఏర్పడిన కొండలతో సహా పర్యావరణ, జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం చేకూర్చకుండా సంరక్షిస్తారని, ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతున్నాను' అంటూ చెప్పుకొచ్చారు.

**కోల్ రంగంలో ఎన్నో సంస్కరణలు: కిషన్‌రెడ్డి**

12వ కమర్షియల్ బొగ్గు గనుల వేలాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈరోజు ఢిల్లీలో ప్రారంభించారు. ఇటీవలే బిలియన్ టన్ ఉత్పత్తి మైలు రాయిని కోల్ మినిస్ట్రీ చేరుకుందని తెలిపారు. ప్రపంచంలో కోల్ ఉత్పత్తిలో ఇండియా ముందుందని అన్నారు. కోల్ ఉత్పత్తి గ్రోత్ రేట్ పెరిగిందని వివరించారు. కోల్ రంగంలో ఎన్నో సంస్కరణలను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. దేశంలో కావాల్సిన విద్యుత్ తయారీకి కోల్ ఉత్పత్తి కీలకమని అన్నారు. కోల్ గనుల వేలం పారదర్శకంగా జరుగుతోందని చెప్పారు. 11వ కోల్‌మైన్స్ కమర్షియల్ వేలంలో అత్యధిక ఆదాయం వచ్చిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్...

**హైదరాబాద్ :** కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్.. ఏ క్షణాన్నయినా ఏ కార్డయినా.. రద్దయే ప్రమాదం..! ఎఫ్1 వీసాదారుల కష్టాలు ఇలా ఉంటే.. ఉద్యోగం చేస్తూ ఊ1ః వీసాలు తీసుకుని స్థిరపడ్డ తెలుగోళ్ల పరిస్థితి మరింత అగమ్యగోచరం. అమెరికాలో జారీ అయ్యే హెచ్1బీ వీసాల్లో 78 శాతం మనోళ్లవే. తర్వాత గ్రీన్‌కార్డు తెచ్చుకోడానికి దీన్ని ప్రధాన ఆధారంగా వాడుకుంటారు. ప్రస్తుతం 3 లక్షల 20 వేల మంది భారతీయులు హెచ్1బీ వీసాతో అమెరికాలో ఉంటున్నారు. కానీ.. ట్రంప్ సెకండ్ టర్మ్ స్టార్టయ్యాక వీళ్లకూడా సినిమా కష్టాలు స్టార్టయ్యాయి. ఉద్యోగాలకు భద్రతన్నదే కరువైపోయింది.ఇమ్మిగ్రేషన్ చట్టాలు కఠినతరం, ఊడుతున్న ఉద్యోగాలు, అక్రమ వలసదారుల ఏరివేత, ప్రత్యేక విమానాల్లో పంపివేత, అమెరికా సరిహద్దు గోడ దూకుతూ భారతీయుడి మృతి..! అగ్రరాజ్యంలో మనోళ్ల సినిమా కష్టాలపై ఇలా వరుసబెట్టి వస్తున్న వార్తలకు పరాకాష్ట ఏంటంటే.. అమెరికాలో అప్పుల బాధ తట్టుకోలేక, మానసిక ఒత్తిడి భరించలేక గుడివాడ విద్యార్థి ఆత్మహత్య. మనోళ్ల డాలర్ డ్రీమ్స్ బద్దలైపోతున్నాయనడానికి ఇంతకంటే లైవ్ ఎగ్జాంపుల్ ఇంకేం కావాలి? టౌన్ పక్కకెళ్లొద్దురా.. డౌనైపోతావురా అని నెత్తీనోరూ బాదుకున్నా ఎవ్వరి చెవికీ ఎక్కలేదు. ఏ బంగారు సామీ విన్న పాపాన పోలేదు. మెరికాలో డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనలో దూకుడు, స్పీడ్‌తో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఖర్చు తగ్గింపు పేరుతో అమెరికన్లను, మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ పేరుతో విదేశీయులను ఇబ్బంది పెడుతున్నాడు. అక్రమ వలసదారులను దేశం దాటిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం చేశారు. ఇక ఇప్పుడు వీసాల్లో కోత పెడుతున్నారు. తాజాగా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కల చాలామంది విద్యార్థుల సొంతం. అందులోనూ అమెరికా వంటి అగ్రరాజ్యంలో చదువుకోవాలని ఆశపడేవారు ఎక్కువ. ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ లక్ష్యంతో అమెరికా బాట పడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా అమెరికా ప్రభుత్వం విద్యార్థి వీసాలు (ఈ?1)పై కఠిన వైఖరి అవలంబిస్తూ వీసా జారీల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తోంది. 2023?24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41% వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి, ఇది గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు రెట్టింపు.అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం, 2023?24లో 6.79 లక్షల ఈ?1 వీసా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2.79 లక్షలు (41%) తిరస్కరించబడ్డాయి. 2022?23లో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షలు (36%) ఆమోదం పొందలేదు. దీనికి భిన్నంగా, 2013?14లో 7.69 లక్షల దరఖాస్తుల్లో 1.73 లక్షలు (23%) మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. ఈ గణాంకాలు వీసా తిరస్కరణ రేటు గత పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగిందని స్పష్టం చేస్తున్నాయి.భారతీయ విద్యార్థుల విషయంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

## నేను కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదు

-మొదటిపేజీ తరువాయి

తీసుకొచ్చారు. చర్లపల్లి జైలు నుంచి ఫంక్షన్ హాల్ కు వచ్చి.. మళ్ళీ జైలుకు పోయా. నా కుటుంబ సభ్యులను అసభ్యంగా తిట్టినా భరించా. సొంతపార్టీ ఆఫీసులో బూతులు తీయించి రికార్డు చేయించినా చెంపలు వాయించే శక్తి ఉన్నా నేను సంయమనం పాటించా. దేవుడు అన్ని చూస్తుంటాడంటూ సహనంతో ఎదురు చూశా. అంతేకానీ..

బీఆర్ఎస్ హయాంలో నన్ను జైల్లో చిత్రహింసలకు గురిచేశారు

కేసీఆర్ కుటుంబంపై ఏనాడూ.. ఎలాంటి రాజకీయ కక్ష చర్యలకు పాల్పడలేదు. వారిని జైలుకు పంపుతానన్న హామీని కూడా నెరవేర్చలేదు. నేను ప్రమాణ స్వీకారం చేసిన రోజే.. కేసీఆర్ కుటుంబంలో ఏం జరగాలో అది జరిగింది. నా మీద కక్ష చూపిన వారిని ఆ దేవుడే ఆసుపత్రిపాలు చేశాడు. నేను నిజంగానే కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఉంటే ఇవాళ కేటీఆర్ అసెంబ్లీలో కూర్చొని ఇలా మాట్లాడేవారు కాదు. ప్రజలు రాష్ట్ర అభివృద్ధి కోసం నాకు అధికారం ఇచ్చారు. కక్షలు తీర్చుకోవడానికి కాదు. ఎవరివి కక్ష సాధింపు చర్యలో తెలంగాణ సమాజం ఇదంతా గమనిస్తోంది" అని సీఎం రేవంత్ అన్నారు.

## తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది

-మొదటిపేజీ తరువాయి

రొటేషన్ చక్రవర్తిలా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ అప్పుల పరిస్థితికి మొదటి ముద్దాయి బీఆర్ఎస్ అయితే, రెండో ముద్దాయి కాంగ్రెస్ అన్నారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనపై రాహుల్ గాంధీ తన వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. పదిహేను నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1.63 లక్షల కోట్లు అప్పులు చేసిందని అన్నారు. అప్పులు చేయడంలో మాత్రమే తెలంగాణ రైజింగ్ కనిపిస్తోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ చేసిన లక్షల కోట్ల విధ్వంసం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బీఆర్ఎస్ దారిలోనే నడవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇవ్వలేదంటూ అవాస్తవాలు మాట్లాడవద్దని సూచించారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ కూటమిలో చేరడానికి ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కుటుంబ పార్టీలు మాత్రమే బీజేపీని వ్యతిరేకిస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసంపై కాంగ్రెస్ ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని నిలదీశారు. గత ప్రభుత్వం 11 శాతానికి తెచ్చిన అప్పులను రీకన్‌స్ట్రక్షన్ చేస్తున్నారో లేదో చెప్పాలని ప్రశ్నించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.

## పడకేసిన రియల్ ఎస్టేట్

**హైదరాబాద్ :** మనదేశంలో స్థిరాస్తి వ్యాపారంలో ముంబై, ఢిల్లీ, బెంగళూరు, నాగ్ పూర్, లక్నో వంటి నగరాలు ముందు వరుసలో ఉంటాయి. ఈ ప్రాంతాలలో భారీగా స్థిరాస్తి వ్యాపారం జరుగుతూ ఉంటుంది. దేశం మొత్తంలో ఇక్కడే ఎక్కువగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉంటుంది. అయితే ఈ నగరాలలో ముంబై తరహాలో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతూ ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడం.. హైదరాబాదులో బహుళ కంపెనీలు ఏర్పాటు కావడంతో రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా అంచనాలకు మించి ఎదుగుతోంది. ఇదే సమయంలో వర్షాలు వచ్చినప్పుడు హైదరాబాద్ నగరంలో అనేక కాలనీలు నీట మునిగిపోతున్నాయి. రోడ్లు మొత్తం జలమయం అవుతున్నాయి. భూములకు ధర విపరీతంగా పెరగడంతో హైదరాబాద్ నగరంలో ఉన్న చెరువులు మొత్తం కబ్జాకు గురయ్యాయి. నాలాలు నామరూపాలను కోల్పోయాయి. దీంతో హైదరాబాద్ నగరంలో వర్షాలు వస్తే చాలు కాలనీలకు కాలనీలు నీట మునిగిపోతున్నాయి. అయితే ఈ పరిస్థితిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. అంతేకాదు ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో పారిన మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావించింది. దీనికి భారీగా నిధులు కేటాయించింది. హైడ్రా ఆక్రమణకు గురైన చెరువులను సంరక్షించే బాధ్యతను భుజాలకు ఎత్తుకుంది. ఇందులో కొన్ని ఆరోపణలు వినిపించినప్పటికీ.. హైడ్రా ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. చెరువుల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేస్తోంది. కొన్ని విషయాలలో హైడ్రా వ్యవహరిస్తున్న తీరు ఆరోపణలకు కారణమవుతున్నప్పటికీ.. ప్రభుత్వం ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. హైడ్రాకు ఇంకా మరిన్ని అధికారాలు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంది.హైడ్రా వల్ల హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని.. ఇప్పట్లో పుంజుకునే అవకాశం లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటిదాకా ఇలాంటి ఆరోపణలు భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ మాత్రమే చేశాయి. అయితే తొలిసారిగా ఎంఐఎం కూడా ఈ పల్లవి అందుకుంది. ఎంఐఎం ఎమ్మెల్యే అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ వేదికగా ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. " హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చారు. దీనివల్ల ఆక్రమణలు తొలగింపు మాట ఏమిటో గాని.. హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయింది. ఇప్పట్లో తిరిగి లేచే అవకాశం లేదు. మూసి ప్రక్షాళనను విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దానిని ఎప్పుడు బాగు చేస్తారో తెలియదు. హైదరాబాద్ నగరంలో ఒకప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉండేది. ఇప్పుడు మాత్రం పూర్తిగా తగ్గిపోయింది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రానే. పరిస్థితి ఇలానే కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం పూర్తిగా తగ్గుతుంది. అప్పుడు పథకాలకు.. ఇతర వాటికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో ప్రభుత్వానికి తెలియాలని" అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యానించారు. అయితే అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. అయితే ఆసదుద్దీన్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న ఫాతిమా కాలేజీని చెరువులో నిర్మించారని.. దానిని పడగొట్టేందుకు హైడ్రా ప్రయత్నిస్తుండగా.. ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. అయితే ఈ విద్యా సంవత్సరం వరకే ఫాతిమా కాలేజీకి అనుమతి ఇవ్వడం.. తదుపరి విద్యా సంవత్సరంలో దానిని పడగొడతారని తెలుస్తోంది.ల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.. మార్కెట్ ఏం లేదు మార్కెట్ ఖతం కావడానికి కారణమైన హైడ్రాకు, మూసీ ప్రక్షాళనకు కృతజ్ఞతలు అక్బరుద్దీన్ ఒవైసీ

## కేసుల ఉచ్చులో మాజీలు

-మొదటిపేజీ తరువాయి




2024 ఫిబ్రవరి లో ఆయనపై కోటగిరి పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదైంది. ఆ కేసు విచారణ జరగకముందే షకీల్ దుబాయికి చెక్కేశారు. ఆ తరువాత అతడి కొడుకు రాహేల్‌పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో హిట్ అండ్ రన్ కేసు నమోదు కాగా, కేసును తారుమారు చేసేందుకు యత్నించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ కేసు విచారణ జరుగుతుండగానే రాహేల్ కూడా గల్ఫ్ పరారయ్యాడు.ఆర్మూర్‌కి ప్రాతినిధ్యం వహించిన మరో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి జైలుకు వెళ్లకతప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోందట. రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లిలో 20 ఎకరాల భూ ఆక్రమణకు సంబంధించిన కేసులో జీవన్ రెడ్డి తల్లి రాజుబాయి, భార్య రజితకు హై కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయగా, జీవన్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే దామోదర్ రెడ్డి అనే వ్యక్తి తన భూమిని జీవన్ రెడ్డి ఆక్రమించారని కేసు పెట్టారు. తాను నిర్మించిన ఫంక్షన్ హాలును కూల్చివేశారని, తనను ఆయుధాలతో బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం మారిన తరువాత ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డికి చెందిన జీవన్ మాల్‌ను సైతం అధికారులు సీజ్ చేశారు. భారీ మొత్తంలో బకాయిలు పడి, చెల్లించడం లేదని విద్యుత్ తదితర శాఖల అధికారులు చర్యలకు ఉపక్రమించారు.ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతలు అక్రమ దందాలకు పాల్పడటం తీవ్ర విమర్శల పాలవుతోంది. గత ప్రభుత్వ హయంలో ఏం చేసినా నడుస్తుందిలే అన్నట్లు కొందరు నాయకులు వ్యవహరించారు. ఉన్న పదవి కోల్పోయి పార్టీ అధికారం కోల్పోయే సరికి మాజీ ఎమ్మెల్యేల బాధితులు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. వారి వల్ల ఆపద ఉందని తమ కంప్లైంట్లలో పేర్కొంటున్నారు. దాంతో గులాబీ నేతలకు వరుసగా కేసుల చట్రం బిగుస్తోందిప్పుడు.

# సంపాదకీయం

## ఇంతకూ ఆ కరెన్సీ ఎక్కడ?

దేశంలో అవినీతి సర్వాంతర్యామి అని, ఏ వ్యవస్థా అందుకు అతీతం కాదని గ్రహించినవారిని సైతం దిగ్భ్రాంతిపరిచేలా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో జరిగిన అగ్ని ప్రమాదం ఉదంతం రకరకాల మలుపులు తిరుగుతోంది. ఆ ఘటనలో భారీ మొత్తంలో కాలిన కరెన్సీ నోట్ల కట్టలున్న సంచులు బయటపడ్డాయని గుప్పుమంది. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో సైతం అందుకు సంబంధించిన వీడియో ఉంది. కానీ నోట్ల కట్టల సంగతి అబద్ధమని, కుట్రపూరితమని అంటున్నారు న్యాయమూర్తి. పైగా తానుంటున్న నివాసానికి విడిగా, అందరూ వచ్చిపోగలిగేలా ఉండే ఆ స్టోర్ రూమ్‌కు తాళం కూడా ఉండదని, అలాంటిచోట అంత డబ్బు ఎవరైనా దాస్తారా అన్నది ఆయన ప్రశ్న. కానీ, సామాన్యుల్లో తలెత్తుతున్న ప్రశ్నలు ఇంకా చాలా ఉన్నాయి. ఆయ నొక్కరే కాదు... బాధ్యతాయుత స్థానాల్లోవున్న చాలామంది సంజాయిషీ ఇవ్వకతప్పని ప్రశ్నలవి. ఈ నెల 14 అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగితే 21వ తేదీన మీడియా బయటపెట్టేవరకూ అధికారికంగా ఎందుకు వెల్లడించలేదు? న్యాయవ్యవస్థ, పోలీస్, అగ్నిమాపక విభాగాలు మౌనంగా ఎందుకు ఉండిపోయాయి? న్యాయమూర్తిపై అంతర్గత విచారణ నిర్వహిస్తున్నామని ఈ ఉదంతం వెల్లడైన వెంటనే సుప్రీంకోర్టు తెలిపింది. కానీ ఆయన విధులకు దూరంగా వుంటారని ఆ మర్నాడు ప్రకటించింది. బదిలీ చేశామని తాజాగా చెబుతోంది. మంచిదే. కానీ ఘటన తర్వాత వారంపాటు ఆయన విధులు ఎలా నిర్వర్తించగలిగారు? స్టోర్‌రూమ్‌కు తాళం లేదని జస్టిస్ వర్మ చెబుతున్నారు. ఘటన సంగతి తెలిశాక తానిచ్చిన ఆదేశాలతో అక్కడికెళ్లిన హైకోర్టు రిజిస్ట్రార్ సైతం ఆ మాటే అన్నారని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ అంటున్నారు. మరి తాళంవున్న గదిలోనే మంటలు రేగాయని పోలీసులు ఎలా చెబుతున్నారు? అసలు అగ్నిమాపక విభాగం తనకున్న నిబంధనల మేరకు నిర్వహించాల్సిన పంచనామా పూర్తిచేసిందా? అక్కడ గుర్తించదగిన లేదా సగం కాలిన సరుకు గురించిన వివరాలు నమోదు చేసిందా? ఇద్దరు సాక్షులతో ఆ పంచ నామాపై సంతకం చేయించిందా? మంటలు ఆర్పిన సందర్భంలో తమకు నోట్ల కట్టలున్న సంచు లేమీ కనబడలేదని ఢిల్లీ అగ్నిమాపక విభాగం చీఫ్ అతుల్ గార్గ్ శనివారం చెప్పారు. అలాంటి ప్రకటనేమీ తానీయలేదని ఆ మర్నాడు ఖండించారు. మళ్లీ గొంతు సవరించుకుని కరెన్సీ నోట్లు దొరకలేదని ఇప్పుడంటున్నారు. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పెట్టిన వీడియోలో కాలిపోయిన, సగంకాలిన నోట్లు స్పష్టంగా కనబడుతున్నాయి. కానీ ఆశ్చర్యకరంగా ఇప్పుడా నోట్లు మాయమ య్యాయి. పోలీస్ కమిషనర్ సైతం తన ప్రెస్‌నోట్‌లో పనికిరాని స్టేషనరీ సామాను కాలిపోయిందని తెలియజేశారు తప్ప కరెన్సీ నోట్ల సంగతి ప్రస్తావించలేదు. 14వ తేదీ రాత్రి జరిగిన ప్రమాదంలో కాలిబూడిదైన సామానంతా ఆ మర్నాడు ఉదయం అక్కడి నుంచి తొలగించారు. ఈ పనంతా చేసిందెవరన్న ప్రశ్నకు సమాధానం లేదు. న్యాయమూర్తితోపాటు అగ్నిమాపక విభాగం, పోలీసులు కరెన్సీ లేదని చెబుతుండగా, ఆ నివాసానికి సమీపంలోనే పారిశుద్ధ్య సిబ్బందికి ఒకటి రెండు కాలిన నోట్లు కంటబడ్డాయి. అంటే... ఇందులో నిగూఢంగా ఏదో జరుగుతున్నట్టే కదా! ఈ ఉదంతంలో పారదర్శకంగా వ్యవహరించటానికి సర్వోన్నత న్యాయస్థానం ప్రయత్నించటం అసాధారణమైంది, అభినందించదగ్గది కూడా. మంటల్లో బుగ్గి అయిన కరెన్సీ నోట్ల వీడియోనూ, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన ప్రాథమిక నివేదికనూ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. గతంలో న్యాయమూర్తులపై అవినీతి ఆరోపణలు వచ్చిన సందర్భాలున్నా ఎన్నడూ ఇలా జరగ లేదు. అంతేగాక పంజాబ్, హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శీల్ నాగూ, హిమా చల్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సంధావాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూ శివరామ న్‌లతో ఈ వ్యవహారంపై విచారణకు సుప్రీంకోర్టు ఒక కమిటీని కూడా ఏర్పాటుచేసింది. అయితే అంతమాత్రాన అంతా సక్రమంగా సాగుతోందని భావించనక్కరలేదు. కాలిబుగ్గయిన కరెన్సీ నోట్ల సంచులు మాయమవటం, ఎవరూ నోట్ల సంగతి ధ్రువీకరించకపోవటం సందేహాలకు తావిస్తోంది. రాజ్యానికి సంబంధించిన మూడు ప్రధాన అంగాల్లో ఒక్క న్యాయవ్యవస్థకు మాత్రమే ఆ మూడింటి పరిధులనూ నిర్ణయించగల గొప్ప అధికారాన్ని రాజ్యాంగం ఇచ్చింది. కానీ ఆ బరువు బాధ్యతలకు తగ్గట్టుగా న్యాయవ్యవస్థ జవాబుదారీతనంతో ఉంటున్నదా? గత అనుభవాలు గమనిస్తే లేదన్న సమాధానమే వస్తుంది. కొలీజియం వ్యవస్థను మార్చాలని నిశ్చయించుకుని ఎన్డీయే సర్కారు బిల్లు తెచ్చినప్పుడు పార్లమెంటులో అనేకులు న్యాయవ్యవస్థ తీరుతెన్నులపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకరిద్దరు న్యాయమూర్తులపై అభిశంసన వరకూ వెళ్లింది. కానీ విధాన సంబంధమైన సంక్లిష్టత వల్ల అవి వీగిపోయాయి. కొందరు రాజీనామా చేశారు. మరికొందరిపై చేసిన దర్యాప్తు అతీగతీ లేదు. న్యాయాన్యాయాలను విశ్లేషించి తీర్పులివ్వాల్సిన స్థానంలో ఉన్నందువల్ల న్యాయమూర్తులకు పటిష్ఠమైన రక్షణ కవచం ఉండాల్సిందే. దురుద్దేశంతో, కుయుక్తులతో వారిపై నీలాపనిందలు వేసే ధోరణులను అడ్డుకోవాల్సిందే. కానీ అది అవినీతి మకిలి అంటినవారికి ఆలంబన కారాదు. ఈ రెండింటి మధ్యా సమతౌల్యం సాధించటానికి ఇంతవరకూ ఎలాంటి ప్రయత్నమూ జరగకపోవటమే సమస్యకు మూలం. ఇప్పుడున్న కొలీజియం బదులు మరొకటి వస్తే అంతా మారిపోతుందనుకోవటానికి లేదు. స్వయంప్రక్షాళనకు నడుంబిగించి జవాబుదారీతనం పెంపొందించే పకడ్బందీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనంతవరకూ ఈ పరిస్థితి మారదు.

# తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి



తెలంగాణా ప్రాంతంలో నైజాం నిరంకుశ పాలనలో, తెలుగు వారి అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రతాపరెడ్డి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేందుకు, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి, నలేని కృషి చేశారు. నాడు నిజాం పలనలో ఉర్దూ రాజభాషగా చెలామణి అవుతుండేది. తెలుగు పాఠశాలలు, పాఠకులు చాలా తక్కువగా ఉండేవారు. తెలుగు వారు కూడా తెలుగు మాట్లాడితే అవహేళనకు గురయ్యేవారు. తెలంగీ-బేడంగీ: నిజాం రాజ్యంలో మహబూబ్ అలీఖాను వరకు ఫారసీ రాజకీయ భాషగా ఉండేది. ఆరవ నిజాం ఉర్దూను రాజకీయ భాష చేశారు. మొగలులు ఏర్పరచిన భారతీయ భాష ఉర్దూ. మొగల్ సైన్యంలో అనేక ప్రాంతాల వారు ఉండేవారు. వారికి సంధాన భాషగా ఏర్పడింది. ఉర్దూభాష "ఉర్దూ"కు అర్థం "సైన్యం" ఉర్దూ సైన్యంకోసం ఏర్పడిన భాష. అయినా దాని సౌలభ్యంతో అది ప్రజల భాష అయింది. ఉర్దూ సుమారు ఉత్తర భారతంలో మాట్లాడే భాష. కొంత ఫారసీ కలిసి ఉంటుంది. ఉర్దూకు లిపి లేదు. ఫారసీ లిపిని స్వీకరించారు. అది ఎడమ నుండి కుడికి సాగుతుంది. చివరి నిజాం మీర్ ఉస్మానలీ ఖాన్ ఉర్దూ భాషను మతానికి అంటకట్టి, ఆ మతపు ఆయుధంలో ఒక జాతి సంస్కృతిని సొంతం అవమానించడానికి, కాలరాయడానికి, సమాప్త చేయడానికి ప్రయత్నించాడు. ఒక జాతి వేష భాషలను అణగదొక్క డానికి కంకణం కట్టుకున్న కర్కోటకుడు, చరిత్రలో ఉసామన్ తప్ప మరొకడు కనిపించడు. నాడు ప్రజల ఉద్యమం నిజాం నవాబు నియంతృత్వానికి, నిరంకుశత్వానికి, రాక్షసత్వానికి వ్యతిరేకంగానే కానీ, ఏ మతానికి, ఏ భాషకు వ్యతిరేకంగా కాదు. మర్ ఉస్మానలీఖాను 1911లో గద్దె ఎక్కాడు. అప్పటి నుంచీ ఒక పథకం ప్రకారం తెలుగును తుడిచి పెట్టడానికి ఉర్దూ బావుటాను కరవాలంగా ఉపయోగించాడు. అంతకు ముందు ఉండిన ప్రభుత్వాలు సైతం తెలుగును గుర్తించలేదు. ప్రోత్సహించలేదు. కాని ఒక పథకం ప్రకారం తుడిచి పెట్టడానికి ప్రయత్నించలేదు. ఉస్మాన్ రాజకీయ చతురుడు. అతడు తన భద్రత కోసం ఒక భాషను, ఒక మతాన్ని పోషించాడు. 1918లో ఉస్మాన్, ఉస్మానియా యూనివర్సిటిని ప్రారంభించాడు. ఉస్మానియాలో ఉర్దూ బోధనా భాషను చేశాడు. ఇది ఉర్దూ ఉద్దరణ కోసం కాక తెలుగును ఇతర దేశీయ భాషలను రూపు మాపటానికి పన్నిన కుట్ర. ఈ కుట్రను బయలుపరిచి, జాతీయోద్యమ నాయకులకు వాస్తవ విషయం తెలియపరచ గల ప్రజా ఉద్యమం నిజాం రాజ్యంలో లేదు. అందు వలన రవీంద్ర కవీంద్రుడు ఉస్మాన్ విశ్వ విద్యాలయ స్థాపనలో ప్రశంసిస్తూ నిజాంకు లేఖ వ్రాశారు. మహాత్ముని వంటివారు ప్రశంసించుకున్న స్వంత కారణాల వల్ల నిరసించలేకపోయారు. నిజాం తన ప్రజలను నమ్మలేదు. అన్ని విషయాలను ఉర్దూలోనికి అనువదించడానికి లక్నో నుంచి విద్వాంసులను కవులను వందల కుటుంబాలను రప్పించాడు. హైదరాబాదులో లక్నో ముస్లిముల వీధులు వెలిశాయి. అతి కొద్ది కాలంలోనే మెడిసిన్, ఇంజనీరింగ్ సహితంగా సబ్జెక్టులు అన్నీ ఉర్దూలో అనువాదం కావడం పాఠ్య పుస్తకాలు సిద్ధం కావడం వల్ల బోధన ప్రారంభం చేయగలిగారు. ఉస్మానియాలో నామ మాత్రంగా తెలుగు శాఖను ఏర్పాటు చేశారు. దానికి తొలి ఆచార్యులు, ఏ దేశమేగినా ఎందుకాలిడినా, గేయ రచయిత, ప్రఖ్యాత భావకవి రాయప్రోలు సుబ్బారావు నిజాం కొలువులో రాయప్రోలు వారు షేర్వాణీ ధరించి కొలువుకు వెళ్ళేవారు. తెలుగును ధ్వంసం చేయ పూనుకున్న నిజాం కొలువులో దేశభక్తి గేయ కవి రాయప్రోలు! ఇది వింతయే కాని ఇది వాస్తవం. రాయప్రోలు నిజాంను ప్రశంసిస్తూ రచించిన జాడలు లేవు. బ్రిటీషాంధ్రం నుంచి నిజాం కొలువులో చేరిన కురుగంటి సీతారామయ్య "ఆదర్శ ప్రభువు" అనే గ్రంథం రచించి, ప్రభువు వారి మన్ననలు పొందారు. ఈ పుస్తకాన్ని రాయప్రోలు పీఠిక వ్రాశారు. ఇటువంటి గ్రంథాల ప్రచురణకు ఆంధ్ర సాహిత్య పరిషత్తును స్థాపించారు. ఈ పుస్తకం తెనాలిలో అచ్చయింది. ఆ రోజుల్లో తెలుగు వారి తరఫున నిజాంను పొగడడానికి రప్పించిన ముగ్గురికి రా.కా.సి. అని పేరు పెట్టారు. స్థానిక తెలుగు, రాయప్రోలు, కాసింఖాను సీతారామ భట్టాచార్య, శ్రీరంగం శ్రీనివాసరావు గారు కూడా కొంతకాలం నిజాం కొలువు చేశారని చెప్పుకుంటారు. ఉస్మానియాలో తెలుగు శాఖ ఉన్న మాట నిజాం ఆనాటి నిజాం ప్రశంసలకే కాని తెలుగును ప్రోత్సహించడానికి కాదని ప్రజలకు తెలుసు. అదీగాక తెలుగు శాఖలో చేరే వారిపై ప్రభుత్వ దృష్టి ఉండేది.

"తెలంగీ-బేఢంగీ", "తెలుగు వికారభాష" అనే నినాదం ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రచారంలోకి వచ్చింది. అందువల్ల విద్యార్థులు తెలుగులో చేరడానికి జంకేవారు. అదీగాక బి.ఏ. వరకు ఉర్దూలో మాత్రం చదివిన వారికి తెలుగు ఎలా వంటపడుతుంది? తెలుగు ప్రభుత్వం గుర్తించని భాష. అందులోని డిగ్రీ పొంది ప్రయోజనం శూన్యం. ఇన్ని అవరోధాలను అధిరోహించి వరంగల్ ఇండ్ల మడికొండకు చెందిన పల్లా దుర్గయ్య సాత్వికులు, విద్వత్ కవి. మను చరిత్రను పరిశోధించి డాక్టరేట్‌ను పొందారు. "గంగిరెద్దు" వంటి ఖండకావ్యాలు రచించారు. ఉస్మానియా నుంచి తెలుగు ప్రొఫెసర్‌గా పదవీ విరమణ చేసి దివంగతులైనారు. నిజాంలో రాజభాష ఉర్దూ. ఇక్కడి శాసనాలు ఉర్దూ. ఆఫీసుల్లో వ్యవహార భాష ఉర్దూ. కోర్టు భాష ఉర్దూ. జరీదా అనగా గెజిటెడ్ భాష ఉర్దూ. నాణేల మీద భాష ఉర్దూ. దుకాణాలు, వగైరా బోర్డులన్నీ ఉర్దూ. నిజాం శాంతం ఉర్దూమయం. ఎవరైనా తెలుగు మాట్లాడినట్లు వినిపిస్తే "తెలంగీ-బేఢంగి" అని వెక్కిరింపు. నాటి స్థితికి దవళ శ్రీనివాసరావు గారి ఆవేదన జీవన యానం 61వ పేజీలో డాక్టర్ దాశరథి రంగాచార్య నిజాం పాఠశాల విద్యలో ఉర్దూను బోధనా భాష చేశాడు. ఉర్దూ మాతృభాష అయిన ఒక మతస్తులను ప్రోత్సహిస్తున్నట్లు నటించాడు. ఉన్నత విద్యలో ఉర్దూ ప్రధాన భాష చేశాడు. తెలుగు మూడో తరగతిలో మొదలవుతుంది. 7వ తరగతి వరకు సాగుతుంది. 8వ తరగతి నుంచి తెలుగు ఆప్షనల్ (ఐఛ్ఛికృం) చాలా ఎక్కువ మంది తెలుగు తీసుకునే వారు. ఎందుకంటే మెట్రిక్ తరువాత తెలుగు ఉండదు. నిజాం రాజ్యంలో చదువు వచ్చిన వారి సంఖ్య వెయ్యికి 82మంది. అందులో ముసల్‌మానుల్లో 59, హిందువుల్లో 23. నిజాంలోని విద్యా విధానమే విద్యకు వ్యతిరేకం. పాఠశాలలు, కళాశాలలు అన్నీ సర్కారువే. అవి ఏర్పరచడానికి ప్రమాణాలు ప్రతీ సూచీకు ఒక ఇంటర్మీడియెట్ కాలేజీ, రాజ్యంలో నాలుగు అంటే రాజ్యం మొత్తంలో నాలుగే ఇంటర్ కాలేజీలు. ప్రతి జిల్లాకు ఒక పౌఖాన్వా అంటే హైస్కూల్, ప్రతి తాలూకాకు వస్తాన్వా, తహతన్వా అంటే మిడిల్ స్కూల్, గ్రామ ప్రాముఖ్యతను బటిట తహతన్వా అంటే వీధి బడులను ఫర్మాను ద్వారా నిషేదించడు. అందువల్ల పంతుల్లు తమ ఇల్లలోనే తెలుగు చదువు చెప్పే వారు. ఇది విద్యా విషయకంగా రాజకీయ పరిస్థితి. ఇలాంటి సందర్భాలలో తెలుగు భాష ప్రచారానికి గాను, తెలంగాణ ప్రాంతాల్లో పాఠశాలల ఏర్పాటుకు ప్రజలను జాగృతం చేయడానికి వీలుగా సురవరం గోల్కొండ పత్రికను స్థాపించారు. గోల్కొండ పత్రిక స్థాపనలో రాజబహదూర్ వెంకటరామారెడ్డి సహాయం సురవరం తీసుకున్నారు. గోల్కొండ పత్రికలో తన సంపాదకీయాలు, ప్రత్యేక వ్యాసాలు రాసి తెలుగు భాషా అభిమానులైన తెలుగు వారందరినీ చైతన్య వంతులను చేయడానికి పూనుకున్నారు. ఆయన నైజాం నిరంకుశ పాలనను విమర్శిస్తూ నిర్భయంగా ఎన్నో వ్యాసాలు రాశారు. ఆనాటి జమీందార్లు, దేశముఖ్‌లు ప్రజలను ఎలా పీడిస్తున్నారు తదితర విషయాలు గోల్కొండ పత్రికలో నిక్కచ్చిగా వ్యాసాలు రాశారు. నైజాం ప్రభుత్వ నిరంకుశ, ప్రజా వ్యతిరేక ఉద్యమాలను ఎదుర్కోవడానికి గోల్కొండ పత్రికను ఒక ఆయుధంలా సురవరం ఉపయోగించారు. అంతేకాదు ప్రతీ గ్రామంలో గ్రంథాలయాల ఏర్పాటు ద్వారా ప్రజలను మరింత చైతన్య వంతులను చేయవచ్చని భావించి, ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకై గ్రంథాలయోద్యమానికి శ్రీకారం చుట్టారు. గ్రంథాలయాలు, పాఠశాలల ఏర్పాటులో నైజం ప్రభుత్వం నుండి ఎన్నో అవరోధాలు, అడ్డంకులు ఎదుర్కోవాల్సి వచ్చిన లెక్క చేయక గ్రంథాలయాల ఏర్పాటును ఒక ఉద్యమంగా ఆయనను కొనసాగించారు. గ్రంథాలయాల ఏర్పాటుతో ప్రజా విప్లవం ఊపందుకోగలదన్న భావంతో నైజాం సర్కార్ కొత్తగా గ్రంథాలయాల ఏర్పాటును నిషేదించింది. అంతే కాదు తెలుగు వారు సభలు, సమావేశాల ఏర్పాటు కూడా ముందుగా అనుమతి లేకుండా చేపట్టరాదని ఉత్తర్వులు జారీ చేసింది. 1942 మే 26న తెలంగాణ ప్రాంతంలో ఆంధ్ర మహాసభల వ్యాప్తికి గ్రంథాలయ మహాసభలు ఆలంపూర్, సూర్యపేట, జనగాం తదితర ప్రాంతాల్లో సురవరం ఘనంగా ఏర్పాటు చేశారు. గ్రంథాలయోద్యమంపై ఆయన పుస్తక రచన కూడా చేశారు. తెలంగాణ రచయితల సంఘం లక్ష్మణరాయ పరిశోధన మండలి వంటి పలు సంస్థలు స్థాపించడంలో ఆయన పాత్ర ముఖ్యమైనది. బ్రిటీష్ ఆంధ్రులు నిజాం ఆంధ్రులను తమ సోదరులని కాని, తమతో సములని కాని గుర్తించలేదు. బ్రిటీష్ ఆంధ్ర నాయకులెవరు తెలంగాణ ప్రజలను పట్టించుకోలేదు. "తెలంగాణాలో కూడా కవులున్నారా?" అని ప్రశ్నించినాడు ఒక కవి శేఖరుడు. సువరం దానిని చాలెంజ్‌గా తీసుకున్నారు. 354మంది తెలంగాణ కవుల కవితలను కూర్చి గోల్కొండ కవుల సంచిక ప్రచురించారు. నైజాం పాలనలో అనగారి పోయిన తెలుగు వారి ఘనత, గొప్పతనాన్ని చాటిచెప్పిన బహుముఖ ప్రజ్ఞాశాలి, సాహితీవేత్త, గోల్కొండ పత్రిక సంపాదకుడు సురవరం. హైదరాబాద్ రాష్ట్రం ఏర్పాటు అనంతరం, రాష్ట్ర శాసన సభలో సభ్యుడిగా ఐదు సంవత్సరాలు పనిచేశారు. సురవరం ప్రతాపరెడ్డి ఆ మహానీయుని అడుగు జాడలలో నడుచుకుంటూ ఆయన ఆశయాలను అమలు చేయడానికి పునరంకితం కావడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి. (తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి 125వ జయంతి (మార్చి 28) ఉత్సవాల సందర్భంగా)

కొలనుపాక కుమారస్వామి
సెల్:9963720669, వరంగల్.

# ఎగుమతుల నేలచూపులు



ప్రధానిగా దేశ పగ్గాలు చేపట్టిన తర్వాత కొన్నాళ్ల పాటు 'మేకిన్ ఇండియా' అంటూ మో దీ పదేపదే వల్లె వేశారు. దిగుమతులు తగ్గించుకొని స్వదేశీ సరుకుల తయారీని పెంచడం ఈ నినా దం లేదా పథక పరమోద్దేశం. తద్వారా దిగుమతులు తగ్గించి ఎగుమతులను పెంచడం లక్ష్యంగా దీన్ని తెరమీదికి తీసుకువచ్చారు. పారిశ్రామికతకు ప్రతీకల్లాంటి పండ్ల చక్రాలతో కూడి న సింహం బొమ్మ దీనికి చిహ్నంగా వాడుకున్నారు. అంటే, ఇండియా ప్రపంచంలో మృగరాజులా రెచ్చిపోతుందనుకోవాలన్న మాట. కా నీ, ఇప్పుడు ఆ సింహం పెద్దగా ఎక్కడా కనిపించడం లేదు. ఇక ఎగుమతుల్లో భారత్ పైపైకి దూసుకుపోవడం మాట దేవుడెరుగు, నానాటికీ తీసికట్టు అవుతుండటం మనం ఇప్పుడు చూస్తున్నాం. ప్రపంచ ఎగుమతుల్లో స్వాతం త్ర్యం వచ్చేనాటికి మన దేశం వాటా 2.2 శాతమైతే ఇప్పుడది 1.6 శాతానికి పడిపోయింది. ఇది యాభై ఏండ్ల కనిష్ఠం కావడం అనేది మో దీ ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతున్నది. స్థూలంగా చూస్తే ఇదివరకటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వ హయాంలో ఎగుమతుల్లో సాధించిన వృద్ధి ఎంతో నయంగా ఉండటం గమనార్హం. మేకిన్ ఇండియా ఊరించినట్టుగా ఇండియా ప్రపంచంలో తనదైన ప్రత్యేక మార్కెట్‌ను కల్పించుకోవడంలో ఘోరంగా విఫలం కావడమే అందుకు కారణం. పెట్టుబడుల గమ్యం గా తన స్థానాన్ని కూడా భారత్ నిలబెట్టుకోలేకపోయింది. విదేశీ పెట్టుబడులు అడ్డూ అదు పూ అనేది లేకుండా ఎగిరిపోతుండటంతో డాలర్‌ను తట్టుకోలేక రూపాయి రోజురోజుకూ చిక్కిశల్యమై పోతున్నది. రూపాయికి పూర్వవైభవం తెస్తానని ప్రధాని మోదీ ఘనంగా ప్రకటించారు. కానీ, ఇప్పుడది చరిత్రలో ఎన్నడూ దిగజారనంత లోతులకు పడిపోతున్నది. ఉత్పాదకతతో అనుసంధానించిన ప్రోత్సాహకాల పథకం (పీఎల్ఐ) కేంద్ర ప్రభుత్వ పారిశ్రామికరంగ వైఫల్యాలకు మరో ఉదాహరణగా నిలుస్తుంది. ఉత్పాదకతను జీడీపీలో 25 శాతం పెంచేందుకు 2020-21లో ఆడంబరంగా ప్రారంభించిన పథకం సాధించింది శూన్యం. జీడీపీలో ఉత్పాదకత వృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా 15-17 శాతంగా ఉండిపోయింది. ఈ పథకానికి కేటాయించిన నిధుల్లో 8 శాతం మాత్రమే వినియోగించుకోవడం కేంద్రం చేతగానితనం తప్ప మరొకటి కాదు. దీంతో ప్రభుత్వం ఈ పథకాన్ని గుట్టుచప్పుడు కాకుండా అటకెక్కిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. అదే చైనా, వియెత్నాంలు జీడీపీలో ఉత్పాదకత వృద్ధి వరుసగా 26 శాతం, 24 శాతం సాధించినట్టు ప్రపంచ బ్యాంకు లెక్కలు తెలియజేస్తున్నాయి. ఇలా వరుస వైఫల్యాల నేపథ్యంలో మోదీ ప్రభుత్వం ఉత్పాదకతను పెంచుకునేందుకు చేస్తున్న అరకొర ప్రయత్నాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రూపంలో గండం వచ్చిపడింది. పోటా పోటీ టారిఫ్‌లతో ప్రపంచ వాణిజ్య యుద్ధానికి అమెరికా శంఖం పూరించడంతో ఇండియా పరిస్థితి మరింత బలహీనపడింది. ట్రంప్ బెదిరింపులకు తలొగ్గి మోదీ అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించుకునేందుకు కసరత్తు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే భారత ఎగుమతులపై మరింతగా ప్రభావం పడుతుంది. ఇలా ఉత్పాదన, ఎగుమతుల్లో భారత్ ఘోర వైఫల్యాలను చవిచూస్తుంటే మోదీ సర్కారు మాత్రం 'మేకిన్ ఇండియా' విజయవంతమైనట్టు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నది. విపక్షాల విమర్శలకు ఎగవేత తరహాలో సమాధానాలిస్తున్నది. వాస్తవ పరిస్థితి మాత్రం మరోలా ఉన్నది. ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకొని దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే పారిశ్రామిక ప్రగతి, తద్వారా ఎగుమతుల వృద్ధి తీవ్రంగా దెబ్బతింటాయని చెప్పక తప్పదు.

# ఆహార ఉత్పత్తిలో భారత దేశం భవిష్యత్తులో అగ్రభాగాన నిలుస్తుంది



## వ్యవసాయ రంగం రాబోవు కాలంలో అన్ని రంగాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది

### మాజీ మంత్రి సింగిరెడ్డి రంగారెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల(పెద్దగూడెం,వనపర్తి)ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈరోజు సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.వసతుల విషయములో వారు ఎదుర్కొంటున్న సమస్యలు విని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని భరోసా ఇచ్చి రాబోవు కాలంలో మళ్ళీ కె.సి.ఆర్ ప్రభుత్వం వస్తుందని ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ కళాశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగానిరంజన్ రెడ్డి మాట్లాడుతూనేను వ్యవసాయ పక్షపాతినని వ్యవసాయ రంగం భవిష్యత్తులో అన్ని రంగాలకు మార్గదర్శనం అవుతుందని బావించి ఇక్కడ మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని అందుకోసం 20ఎకరాల స్థలం కేటాయించి అన్ని వసతులతో అద్భుతమైన కళాశాల నిర్మించాలని కృషి చేశామని కానీ దురదృష్టం ప్రభుత్వం కోల్పోవడం వల్ల అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు.కె.సి.ఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విశేషమైన మార్పులు తీసుకురావడం వల్ల తెలంగాణ సుభిక్షంగా మారిందని అన్నారు.విద్యార్థినులను పేరు పేరున పరిచయం చేసుకొని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.శరణ్య అనే విద్యార్థి మాట్లాడుతూ మీ కృషివల్ల మేము ఇక్కడ చదువుకుంటున్నామని లేకపోతే తల్లిదండ్రులకు ఆర్థిక భారమై సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని అందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్,విజయ్ కుమార్,ఉంగ్లం. తిరుమల్,నాగన్న యాదవ్,హేమంత్ ముదిరాజ ్,చిట్యాల. రాము,బాగ్యరాజ్,శివ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి



**అగ్నిధార న్యూస్ ( ముత్తారం ) :** ముత్తారం మండల కేంద్రంలో ఏఐసీసీ%ిడ%టిపిసిసి ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గ ముత్తరం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముత్తారం మండల కేంద్రములో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ మంథని నియోజకవర్గ కో-ఆర్డినేటర్ శ్రీ జంగా రాఘవరెడ్డి ,దుద్దిల్ల శ్రీను బాబు ఈ సందర్భంగా మాట్లాడుతు.మహాత్మాగాంధీ ,అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం జై బాపు జై భీమ్ జై సంవిదాన్ సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుంది ముత్తారం మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.కేంద్రంలోని అమిత్ షా బీజేపీ ప్రభుత్వం,రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని... వారి ఆదేశాల అనుసారం నాయకులు కార్యకర్తలు,ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ పాదయాత్రతో ప్రజలకు బీజేపీ కుట్ర రాజకీయాల గురించి వివరించాలని నాయకులను కోరారు.

# విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేయండి



### సీఎంను కోరిన రామగుండం ఎమ్మెల్యే

**అగ్నిదారన్యూస్ గోదావరిఖని:** అసెంబ్లీ సమావేశాల చివరి రోజు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ పరిశ్రమ ఏర్పాటు గురించి ప్రస్తావించారు. ఎప్పుడో నిజాం కాలంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సారథ్యంలో 62 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ను రామగుండంలో నిర్మించిందన్నారుగత ప్రభుత్వం హయాంలో 1ది800 విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం అది కాకుండా యాదాద్రి కి తరలించడం విడ్డూరంగా ఉందన్నారుఅయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభం నుంచే రామగుండంలో 1ది800 విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సన్నాహాలు చేస్తున్నామన్నారు ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సూచనలతో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్మిస్తామని ఎనౌన్స్ చేశారన్నారు

అయితే నేరుగారామగుండంకు వచ్చినప్పుడు కూడా 8ది100 త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. వెంటనే ప్లాంట్ ఏర్పాటుకు తగిన సన్నాహాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న ఆర్టిజన్స్ ను రెగ్యులర్ చేయాలని కోరారు

# మహిళా సాధికారత,ఆర్థిక అభివృద్ధి వంద శాతం అమలుచేయాలి

## జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** మహిళా సాధికారత, మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలు జిల్లాలో వంద శాతం విజయవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

గురువారం ఉదయం సీఈఓ, సెర్ప్ దివ్య దేవరాజన్, పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో యుబిఐడి సదరం, భర్త/భార్య చనిపోయిన వారికి వృద్ధాప్య పెన్షన్ అమలు, శాశ్వత వలసలు,జాతీయ కుటుంబ ప్రయోజన పథకం,ఎస్.హెచ్‌జి గ్రూపుల ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫాం కుట్టడం, జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటు, ఆర్‌సెటి పనులు వేగవంతం చేయడం, ఎస్.హెచ్‌జి గ్రూపులకు రుణ బీమా మరియు మరణ బీమా సదుపాయం అమలు అనే అంశాలపై. జిల్లా కలెక్టర్లతో చర్చించి తగు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షిస్తూ వనపర్తి జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న అన్ని పథకాలు పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి., జడ్పి సి. ఈ.ఓ ను సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ఐ.కే.పి సభ్యులకు అత్యధికంగా కొనుగోలు కేంద్రాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి మండలంలో ఒక గోదాం, రైస్ మిల్లు ఏర్పాటు చేసే విధంగా మహిళా సంఘాలకు ప్రోత్సహించాలని చెప్పారు. జిల్లాలో మహిళల ద్వారా ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థలం కేటాయించి అది త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మహిళా సంఘాలకు పాఠశాల విద్యార్థుల యూనిఫారం కుట్టేందుకు ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని, జూన్ 2 నాటికి ఒక జత యూనిఫారం కుట్టి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందిర మహిళా శక్తి బజార్ ఏర్పాటు జిల్లాలో ఇందిరా మహిళా శక్తి బజారు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఉత్పత్తి అయ్యే లేదా జిల్లాకు బ్రాండ్ పేరు ఉన్న వస్తువులు ఈ మహిళా బజారులో అమ్మే విధంగా మహిళలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ స్థానంలో యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు ఇచ్చే విధంగా సదరం స్లాట్ లు ఏర్పాటు చేసి దివ్యాంగులు అందరికీ యు.బి. ఐ.డి కార్డులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, యంత్ర సామగ్రి కావాలంటే మెడికల్ సూపరింటెండెంట్ తో మాట్లాడి ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.నైపుణ్య వంతులైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని సూచించారు.



వృద్ధాప్య పింఛన్లు నిరుపేద కుటుంబంలోని 57 సంవత్సరాల వయసు దాటిన వారికి ఒకరికి వృద్ధాప్య పింఛను ఇవ్వడం జరుగుతుందనీ, వారికి భర్త గాని భార్య గాని చనిపోతే భర్త లేదా భార్యకు వృద్ధాప్య పింఛను బదలాయించాలని ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామం, మండలం వారీగా చనిపోయిన వృద్ధాప్య పింఛను దారుల నివేదిక తెప్పించుకోవాలని సూచించారు. అదేవిధంగా మూడు నెలల కంటే ఎక్కువ కాలం పింఛను తీసుకోకుండా శాశ్వత వలస పోయిన వారి వివరాలు సేకరించాలని సూచించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్) ఈ పథకం కింద స్వయం సహాయక సంఘంలో ఉన్న సభ్యుల కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే రూ. 20,000 లు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, వనపర్తి జిల్లాలో ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. రుణ భీమా, ప్రమాద భీమా ఈ పథకం కింద స్వయం సహాయక సభ్యురాలు ప్రమాద వశాత్తూ మరణించిన లేక శాశ్వత అంగ వైకల్యం పొందిన రూ. 10 లక్షల భీమా అందించడం జరుగుతుందని, జిల్లాలో ఎవరైనా సభ్యురాలు ప్రమాద వశాస్తు మరణిస్తే వారికి భీమా సౌకర్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధికి అవసరమైన శిక్షణ ఇవ్వడానికి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎం ఓ ఆర్ డి) ద్వారా ఇది ప్రారంభించబడినది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్పాన్సర్ బ్యాంకుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే ఈ సంస్థను త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు.గ్రామీణ యువతకు స్వయం ఉపాధి, నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా వారిని వ్యవస్థాపకులుగా మార్చవచ్చున్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి. గ్రామీణాభివృద్ధి శాఖ ఉమాదేవి, డి.పి.యం అరుణ, ఎల్.డి యం కౌశల్ కిషోర్ పాండే, డి. ఈ. ఒ మొహమ్మద్ గని తదితరులు పాల్గొన్నారు.

# మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కేవీఎల్ఎన్ హరిబాబు



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కెవిఎల్ఎన్ హరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మంథని బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించగా, అధ్యక్షులుగా కెవిఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షులుగా కేతిరెడ్డి రఘోత్తంరెడ్డి, జాయింట్ సెక్రటరీగా విజయ్ కుమార్, కోశాధికారిగా రాచర్ల రాజేందర్, లైబ్రరీ సెక్రెటరీగా శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా ఆర్ల నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా సంతోష్, షబానాలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పాపయ్య ఒక ప్రకటనలొ పేర్కొన్నారు.


# మీసేవ కేంద్రాల పైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కు వినతిపత్రం

### పర్మిషన్ ఒకచోట నిర్వహణ మరోచోట

### టిఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి వంశీకృష్ణ

అగ్నిధారన్యూస్ గోదావరిఖని రామగుండం మండలంలోని మీసేవ కేంద్రాలలో నిరుద్యోగ యువత నుండి అధిక మొత్తంలో అప్లికేషన్ పేరు మీద దోచుకుంటున్నా మీ సేవ కేంద్రాల పైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మీసేవ కేంద్రాల పర్మిషన్ ఒకచోట నిర్వహణ ఒకచోట నిర్వహిస్తున్న నిర్వహణ వారి పైన ఈరోజు టిఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ ఎమ్మార్వో ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్వో దృష్టికి బాధితులు ఎవరైనా మీ సేవ కేంద్రాలలో అధిక మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు తన దృష్టికీ తీసుకువచ్చిన చర్యలు తీసుకుంటాన్నానీ, అదే విధంగా షిఫ్టింగ్ పర్మిషన్ లేని మీసేవ కేంద్రాల పైన చర్యలు తీసుకొని మీ సేవ కేంద్రాలను మూసివేస్తామని తెలియజేసినారు.

# యూరియా రవాణా గూడ్స్ ను ప్రారంభించిన ఉదయ్ రాజహంస



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** ఆర్ ఎఫ్ సి ఎల్ అనేది దేశంలో వ్యవసాయోత్పత్తిని పెంచడం కోసం రైతులకు సరసమైన ధరలకు తగినంత సకాలంలో యూరియాను అందించడానికి "మేక్ ఇన్ ఇండియా" చొరవతో భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఇది పౌరులందరికీ ఆహార భద్రత కల్పించే దిశగా భారతదేశాన్ని తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.ఆర్ ఎఫ్ సి ఎల్ 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రైల్వేల ద్వారా 400 రేక్‌ల యూరియాను పంపింది. ఈ సందర్భంగా ఆర్ ఎఫ్ సి ఎల్ సి జి ఎం ఉదయ్ రాజహంస, ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు కార్మికులు తెలంగాణ వ్యవసాయ శాఖ సిబ్బంది, 400వ యూరియా రవాణా గూడ్స్ రైలును జెండా ఊపి ప్రారంభించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-2025లో ఆర్ ఎఫ్ సి ఎల్ తెలంగాణ పొరుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు 11.70 లక్షల మెట్రిక్ టన్నుల వేప పూతతో కూడిన యూరియాను పంపింది. ఆర్ ఎఫ్ సి ఎల్ తరపున, చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ రాజహంస, పెద్దపల్లి జిల్లా తెలంగాణా రాష్ట్ర పరిపాలన శాఖకు కేంద్ర రసాయన ఎరువుల మంత్రిత్వ శాఖకు, భారతీయ రైల్వే ఇతర వాటాదారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులనుఈ నెల31లోగా చెల్లించండి

**అగ్నిదారన్యూస్ గోదావరిఖని** ఆర్థిక సంవత్సర%శీ% 2025-26 కు సంబందించి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజు లను ఈ నెల 31 లోగా అన్ని వ్యాపార సంస్థలు చెల్లించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. ఏప్రిల్ 1, 2025 నుండి 25 శాతం అపరాధ రుసుం అమలవుతుందని తెలిపారు. కావున వ్యాపారులు అపరాధ రుసుముల బారిన పడకుండా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వెంటనే చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించాలని కోరారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు




**అగ్నిధార న్యూస్,(రామగుండం):** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఈ నెల 21నుంచి 22 వరకు రెండు రోజుల పాటు నిర్వహించిన నోడల్ డిస్ట్రిక్ట్ రౌండ్ యూత్ పార్లమెంట్ పోటీలలో ఎంపికైన విద్యార్థులను గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఛైర్పర్సన్ డా.జై కిషన్ ఓజా అభినందించారు.గురువారం గోదావరిఖని ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విజేతలను ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం 10మంది యువతీ,యువకులను రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని వెల్లడించారు.వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి ఏ.సాంబశివరావు మాట్లాడుతూ ఏడుగురు విద్యార్థినిలు,ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి రౌండ్ కి సెలెక్ట్ అయ్యారన్నారు.పెద్దపల్లి నుండి దిశా సర్దా,మంచిర్యాల ఎంఐఎంఎస్ కాలేజీ నుండి మిస్బా సలాహుద్దీన్ మహమ్మద్,తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా కళాశాల నుండి బైన్ మౌనిక,సుల్తానాబాద్ తెలంగాణ మహాత్మా జ్యోతిబా పూలే బి సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల నుంచి కొక్కొండ వైష్ణవి,గోదావరిఖని ప్రభుత్వ కళాశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఆట శాంతి ప్రియ,షేక్ సనా సుహానా,సుల్వ లీల రాణి,లక్షెట్టి పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి వడ్డె విజయ్,గోదావరిఖని చైతన్య డిగ్రీ కళాశాల నుండి షేక్ బాషా,శాతవాహన యూనివర్సిటీ పీ జీ కాలేజీ నుండి ఉభయ్ రెడ్డి ఎంపిక కాగా వీరు గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల అధికారికి,ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ రిపోర్ట్ చేస్తారని,ఘట్కేసర్ లోని అనురాగ్ యూనివర్సిటీ లో రెండు రోజుల పాటు 75 సంవత్సరాల భారతీయ రాజ్యాంగం:హక్కులు,బాధ్యతలు,ప్రగతి,రాజ్యాంగ విలువలను కాపాడుతూ రాజ్యాంగాన్ని బలోపేతం చేయడం కోసం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చేసిన 11 ప్రతిజ్ఞలు అనే అంశం పై ప్రతి ఒక్కరు మూడు నిముషాల పాటు మాట్లాడతారని చెప్పారు.ఎన్ ఎస్ఎస్ అధికారులు డా.ఏం.నరేష్,డా.కిరణ్మయి,స్టాఫ్ సెక్రటరీ డా.జి.సుబ్బారావు,లైబ్రేరియన్ డా. పి.శంకరయ్య,డా.జి.శారద,సవిత,పి.శ్రీదేవి,పి.ఉషారాణి,డా.సురేష్,కంప్యూటర్ సైన్స్ లెక్చరర్లు డా.స్రవంతి,డా.నరేష్,తెలుగు లెక్చరర్లు ఎస్.సమత,కే.అరుణ,డా రామకృష్ణ,డా.అజయ్ కుమార్ ఇతర సిబ్బంది,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,ఎన్ సీసీ కాడెట్లు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# అభయాంజనేయ స్వామి గుడికి అభయం ఇచ్చిన వివేక్ వెంకట స్వామి

**అగ్ని ధార న్యూస్, మందమరి మండలం మార్చి 27 :** మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణంలో ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామికి రుణపడి ఉంటామని అభయ ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ యాదవ సంఘం నాయకులు బండి సదానందం యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ...పాత బస్టాండ్ లోని మారుతి నగర్ అభయాంజనేయ స్వామి ఆలయం లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ తరపున భక్తుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నారని సదానందం యాదవ్ పేర్కొన్నారు.మందమర్రి పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే వివేక్ కు ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఆలయానికి వెళ్లే దారిలో చెట్లు వృక్షాలు పెరిగి పెద్దవి కావడంతో ఇబ్బందిగా మారిందని, ఎమ్మెల్యే చెప్పడంతోనే వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ కు చర్చలు తొలగించాలని భక్తులకు ఇబ్బంది కాకుండా చూడాలని, మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారని,వెంటనే వాహనాలు వెళ్లే విధంగా ర్యాంపు కూడా ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారని అతనిపై ఎవరు విమర్శలు చేసిన సహించేది లేదని హెచ్చరించారు. ఎంపీగా గడ్డం వంశీ కృష్ణ ఎమ్మెల్యేగా వివేక్ నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఏప్రిల్ 6న జరిగే శ్రీరామనవమి కి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ


కార్యక్రమంలో.. ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు, పాల్గొన్నారు.

# రాష్ట్ర క్యాబినెట్ లో లంబా డీలకు చోటు కల్పించాలి



### బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కరాటే రాజు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లో ఉన్న లంబాడీ ఎం ఎల్ ఎ ఒకరికి మంత్రి పదవి కేటాయించాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఓయూ జేఏసీ నాయకుడు కరాటే రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన ఎమ్మెల్యే లకు మంత్రి పదవి రాకపోతే తమ పదవులకు రాజీనామా చెయ్యాలి అన్నారు.ఆత్మగౌరవం ఉన్న లాంబడి నాయకులు కాంగ్రెస్ పార్టీ పదవులకు రాజీనామా చెయ్యాలి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీలకంటే తక్కువ జనాభా ఉన్న ఒక సామాజిక వర్గానికి 5మంది మంత్రులు ,10% ఉన్న లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సామజిక న్యాయం అంటే లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా ఒక సామాజిక వర్గాన్ని అవమానించడం అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో లంబాడి శాసన సభ్యులకు మంత్రిపదవి ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీని తండా పొలి మెరాల్లో కూడా అడుగు పెట్ట నివ్వమని రాజు నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు,ఇందిరమ్మ రాజ్యం తెస్తా లంబాడీల ఆత్మగౌరవాన్ని పెంచుతా అని చెప్పి ఓట్లు వేసుకొని లంబాడీల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చి మాట నిలబెట్టుకోవాలి అన్నారు.

## పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట :** గజ్వేల్ డివిజన్ పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి 2023, 2024, 2025 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఏసిపి. సీఐలను, ఎస్ఐలను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధఅడిగి తెలుసుకున్నారు.ఎస్ఓపి ప్రకారం కేసుల పరిశోధన ఉండాలి.కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి.ఫిర్యాదుదారుల మర్యాదకు భంగం కలిగించవద్దు,మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.ఎస్ఓపి ప్రకారం కేసుల పరిశోధన ఉండాలి,కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి, ఫిర్యాదుదారుల మర్యాదకు భంగం కలిగించవద్దు, మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి, ఫోక్సో క్రైమ్ అగ్నెస్ట్ ఉమెన్ కేసులలో నిందితులను వెంటనే అరెస్టు చేసి 60 రోజుల లోపు కేసు పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి, సిసిటిఎన్ఎస్ లో కేసులకు సంబంధించిన డేటా ప్రతిరోజు ఎంట్రీ చేయాలి.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి స్పీడ్ లేజర్ గన్ తో కేసులు నమోదు చేయాలి, దొంగతనాల కేసులలో అరెస్టు చేసిన నిందితులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయాలి,నేను సైతం ద్వారా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు జియో టాకింగ్ పూర్తి చేయాలి,క్రికెట్ బెట్టింగ్స్ పై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయాలి.గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి.గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి,నేను సైతం సీసీ కెమెరాలను జియో టాకింగ్ చేయాలి,దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి, రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలి.డయల్ 100 కాల్ రాగానే వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు.సిఈఐఆర్ పోర్టల్ లో ఫోన్లు పోయినట్టు నమోదైన ఫిర్యాదులలో వెంటనే ఫోన్లు రికవరీ చేయాలని సూచించారు.పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, ఇన్స్పెక్టర్లు సీఐలు సైదా, ముత్యం రాజు, లతీఫ్, మహేందర్ రెడ్డి, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, గజ్వేల్ డివిజన్ ఎస్ఐలు ఏఓ యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖర్జూరాలు పంపిణీ





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండలం లోనీ ముద్విన్, సరికొండ, కర్కల్ పహాడ్, రావిచెడ్, న్యమత పూరు, సాలార్ పూర్, ఎక్వాయి పల్లి, మరియు కడ్తాల్ పట్టణ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన ఖర్జూర బాక్సులు వారి సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం



### ఆహార భద్రత కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండలం లోని వాసుదేవపూర్ గ్రామానికి చెందిన పాత్లవత్ శ్రీను అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. లబ్ధిదారునికి మంజూరు అయిన 13,500 చెక్కు మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్ బాధితులకు అందించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు గోలి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ,బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్, చందర్ నాయక్, దేవా నాయక్, ప్రవీణ్ నాయక్, లడ్డు,పవన్ నాయక్, శ్రీధర్ నాయక్, తదితరులు ఉన్నారు.’

# ఏఐటియుసి ఆర్ జి వన్ డిపార్ట్మెంట్స్ ఇన్ఛార్జిగా సయ్యద్ సోహెల్ నియామకం.



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** గుర్తింపు సంఘం ఏఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీవన్ డిపార్ట్మెంట్స్ ఇంచార్జీ గా బ్రాంచి ఆఫీస్ బేరర్ సయ్యద్ సోహెల్ ని నియమించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ఒక సంయుక్త ప్రకటన లో పేర్కొన్నారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యవర్గ సమావేశంలో నిర్ణయం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ నెల 22 న జరిగిన సమావేశంలో కేంద్ర కమిటీ అద్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య లు ముఖ్య అతిథులుగా హాజరై అతని నియామకాన్నీ నిర్ణయించారని వారు తెలిపారు. సయ్యద్ సోహెల్ ఆర్జీ వన్ ఓసిపి 5 లో పిట్టర్ గా విధులు నిర్వహిస్తూ, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కమిటీకి ఆఫీస్ బేరర్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. సయ్యద్ సోహెల్ ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 మరియు డిపార్ట్మెంట్లకు ఇంచార్జ్ గా వ్యవహరిస్తూ కార్మికుల కు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళేందుకు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కి అనుసంధానం గా ఉంటాడని వారు పేర్కొన్నారు.

# ఖనిలో కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** రంగారెడ్డి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఇజ్రాయిల్ ను హత్య చేయడాన్ని నిరసిస్తూ న్యాయవాదులు చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి.గురువారం గోదావరిఖని లో రెండవ రోజుసీనియర్ న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్,సంజయ్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్,శ్రీనివాస్,మనోహర్,జూపాక వెంకటేశ్వర్లు,ఉమర్ దీక్షలో కూర్చున్నారు.ఈ సందర్భంగావేల్పుల మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 27నుండి 29వరకు మూడు రోజుల పాటు విధుల బహిష్కరణ,కోర్టు ముందు న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు చెప్పారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటుచేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు ఐదు రోజుల జైలు శిక్ష జరిమానా



### కల్వకుర్తి సబ్ ఇన్స్పెక్టర్ మాధవరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో పోలీస్ లు నిర్వహించిన డ్రాంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు ఐదు రోజులు జైలు శిక్ష తో పాటు 500 జరిమానా విధించడం జరిగిందని మెజిస్ట్రేట్ జడ్జి కావ్య తెలిపారు. 1) కల్వకుర్తి మండలం జగా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన దుబ్బ దేవేందర్ తండ్రి కృష్ణయ్య,వయసు 33, వ్యవసాయం, హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నారు. 2) తలకొండపల్లి మండలం వీరన్న పల్లి గ్రామానికి చెందిన దుబ్బ దేవేందర్ తండ్రి కృష్ణయ్య వయసు 33 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం కులం మాదిగ వీరికి జైలు శిక్ష మరియు 500/- జరిమానా విధించడం జరిగింది అని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

# బీసీల ఆత్మగౌరవం కోసం ఎంతకైనా తెగిస్తాం



### బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా భవిష్యత్తులో పోరాటాలు
### ఓయు జేఏసి బిజేపి రాష్ట్ర నాయకులు రాజు నేత

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీసీల రాజ్యమే అని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు, బి సి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు, బిజెపి రాష్ట్ర నాయకులు ఎనుగంటి రాజు నేత అన్నారు. ఇన్ని సంవత్సరాలలో విద్యా ఉద్యోగ ఆర్థికంగా రాజకీయాలలో అనగదొక్కబడిన బీసీలను జాగృతం చేస్తామని బీసీలపై కుట్రలు చేస్తే తిరగబడతామని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం 56% ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో సమానమైన వాటా ఇచ్చేవరకు కొట్లాడు తామని దానికోసం అన్ని విద్యార్థి, యువజన, కుల, ఉద్యోగ సంఘాలను, ఉద్యమకారులను కలుపుకొని పోరాటాలు చేస్తామని అన్నారు. బీసీలంతా ఉన్నతమైన చదువులు చదువుకునేందుకు కావలసిన అన్ని సహాయ సహకారాలు ప్రభుత్వం అందించాలని విద్యార్థులకు మంచి విద్య ద్వారా మంచి ఉద్యోగం, ఉద్యోగం ద్వారా ఉపాధి తద్వారా రాజకీయ రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలిపారు. బీసీ సంఘాలన్నీ కలిసికట్టుగా ప్రభుత్వం మీద పోరాడినప్పుడే అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయి అని రాజు నేత అన్నారు.

# జాబ్ నెలలో పాల్గొన్న నిరుద్యోగులకు ధన్యవాదాలు

### తెలంగాణ టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహించిన మేఘ జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ టాస్క్ సి ఓ ఓ ఐక్యత పౌండేషన్ చైర్మన్ సు%శీ% కి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,భవిష్యత్తును మెరుగుపరిచే లక్ష్యంతో నిర్వహించిన సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా(2025) లో పాల్గొన్న అభ్యర్థులందరికి మరొకసారి హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు.మీకు కొత్త అవకాశాలను అందించేందుకు,మీ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ జాబ్ మేళా ఉపయోగకరంగా



మారిందని మేము ఆశిస్తూఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మీ అందరి సహకారం అమూల్యమైనది.మీ ఎదుగుదలకు మీరు చూపిన ఆసక్తి,పట్టుదల,కొత్త అవకాశాలను అన్వేషించే మీ ఆత్మవిశ్వాసం నిజంగా అభినందనీయం.అని టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.మా ప్రధాన ఉద్దేశ్యం యువతకు మరియు ఉద్యోగ అభ్యర్థులకు సరైన అవకాశాలను కల్పించడమే మా లక్ష్యం అని ఈ జాబ్ మేళా ద్వారా మీరు ఉపయోగకరమైన సమాచారాన్ని, కొత్త ఉద్యోగ అవకాశాలను, వృత్తిపరమైన నెట్వర్కింగ్‌ను పొందగలిగారని విశ్వసిస్తూమీ భవిష్యత్ వృత్తి ప్రస్థానం విజయవంతంగా సాగాలని మనసారా కోరుకుంటూ ఏదైనా మరింత సమాచారం అవసరమైతే మమ్మల్నిసంప్రదించండి మేము ఎప్పుడూ మీకు తోడుగా ఉంటాము అని ఆయన అన్నారు.ఇది కేవలం ఆరంభం మాత్రమే జాబ్ మేళాకు హాజరైన ప్రతీ ఒక్కరితో మా బంధం ఆ రోజుతో తీరిపోయింది కాదు. ఉద్యోగ అవకాశాలకు ఎంపిక కానివారు ఉత్సాహంతో ధైర్యంగా ఉండండి.మీకు తగ్గ ఉద్యోగాలు కల్పించే దిశగా ఒక బృందం సంవత్సరం పొడవునా పని చేస్తుంది అని ఐక్యత ఫౌండేషన్ మీకు ఎల్లప్పుడూ టచ్ లో ఉంటుంది.ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా 7702666064 వాట్సప్ నంబర్ కి తెలుపగలరు.

## బిజినెస్

## హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ టాప్-10లో అంబానీకి దక్కని చోటు

2025 ఎ హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్-2025 టాప్-10 సంపన్నుల జాబితాలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అబానీ స్థానం కోల్పోయారు. గత సంవత్సరంతో పోలిస్తే పెరిగిన అప్పుల కారణంగా అంబానీ సంపద రూ.లక్ష కోట్లు తగ్గింది. దాంతో ఆయన టాప్-10 నిష్క్రమించగా.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని ఆయన నిలబెట్టుకున్నారు. ఈ జాబితాలో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ఆయన మొత్తం సంపద ఊహించని విధంగా 82శాతం పెరిగి.. 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక 266 బిలియన్ డాలర్ల సంపదతో అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ రెండోస్థానంలో ఉన్నారు. 242 బిలియన్ డాలర్లతో మెటా సీఈవో జుకర్‌బర్గ్ మూడో స్థానంలో ఉన్నారు. మరో వైపు రూ.3.5లక్షల కోట్ల సంపదతో హెచ్‌సీఎల్‌కు చెందిన రోష్ని నాడార్.. టాప్-10 సంపన్న మహిళల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆమె తండ్రి శివ్ నాడార్ ఇటీవల హెచ్ఎస్ఎల్ 47శాతం వాటాను ఆమె పేరిట బదిలీ చేయడంతో ఐదో స్థానానికి చేరుకున్నారు. టాప్-10 జాబితాలో చోటు కోల్పోయిన ముఖేశ్ అంబానీ.. ఆసియాలో సంపన్నుడిగా కొనసాగుతున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇంధన, రిటైల్ వ్యాపారాలతో ఇబ్బందిపడుతున్నది. నష్టాల నేపథ్యంలో రిలయన్స్ గ్రూప్ చైర్మన్ సంపద తగ్గింది. అలాగే, హురున్ జాబితాలో భారత్‌లో అంబానీ కుటుంబం తొలి స్థానంలో నిలిచింది. సంపద 13 శాతం తగ్గినా.. రూ.8.6 లక్షల కోట్లుగా ఉన్నది. ఆ తర్వాత గౌతమ్ అదానీ కుటుంబం రెండో స్థానంలో నిలిచింది. గత సంవత్సరంలో అదానీ నిరకర విలువ దాదాపుగా రూ.లక్ష కోట్లు పెరిగింది. ప్రస్తుతం అదానీ కుటుంబం ఆస్తులు రూ.8.4లక్షల కోట్లు. రోష్ని నాడార్ కుటుంబం (రూ.3.5లక్షల కోట్లు), సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్‌కు చెంది దిలీప్ సంఘ్వీ కుటుంబం రూ.2.5 లక్షల కోట్లుగా ఉన్నది. ఆయన సంపద 21శాతం పెరగడంతో ఈ జాబితాలో ఐదోస్థానంలో నిలిచారు. అజీమ్ ప్రేమ్‌జీ కుటుంబం (రూ.2.2 లక్షల కోట్లు), కుమార మంగళం బిర్లా కుటుంబం (రూ.2.0లక్షల కోట్లు) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. సైరస్ పూనావాలా కుటుంబం (రూ.2లక్షల కోట్లు), నీరజ్ బజాజ్ ఫ్యామిలీ (రూ.1.6 లక్షల కోట్లు), రవి జైపురియా కుటుంబం (రూ.1.4 లక్షల కోట్లు) , రాధా కిషన్ దమానీ కుటుంబం (రూ.1.4లక్షల కోట్లు)తో టాప్-10లో చోటు దక్కించుకున్నారు. గత సంవత్సరంలో పోలిస్తే బిలియనీర్ల సంఖ్య పెరిగి 284కు చేరింది. గతంలో బిలియనీర్ల జాబితాలో ఉన్న 27 మంది సంపద కోల్పోయినా.. మొత్తం సంపన్నుల సంఖ్య పెరగడం విశేషం. వీరి వద్ద మొత్తం ఉన్న సంపద రూ.98లక్షల కోట్లు. 90 మంది బిలియనీర్లతో ముంబయి అగ్రస్థానంలో కొనసాతున్నది. 'బిలియనీర్స్ క్యాపిటల్ ఆఫ్ ఆసియా' టైటిల్‌ని ముంబయి కోల్పోగా.. చైనాలో షాంఘై నగరం దక్కించుకున్నది.



### కేవైసీ నిబంధనలు.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు ఆర్బీఐ భారీ ఫైన్




దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షాక్ ఇచ్చింది. నిబంధనలు పాటించని కారణంగా భారీ ఫైన్ వేసింది. ఈ మేరకు ఆర్బీఐ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కేవైసీకి సంబంధించి 2016లో ఆర్బీఐ జారీ చేసిన మార్గదర్శకాలను పాటించని కారణంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు రూ.75 లక్షల జరిమానా విధించినట్లు ప్రకటనలో వెల్లడించింది. 2023 మార్చి 31న బ్యాంకులో నిర్వహించిన పరిశీలనలో లోపాలను గుర్తించినట్లు పేర్కొంది. కస్టమర్లను రిస్కుల వారీగా విభజించకపోవడం, యునిక్ కస్టమర్ కోడ్ జారీ చేయాల్సిన చోట ఒకే ఐడెంటిఫికేషన్ కోడ్‌ను పలువురికి కేటాయించడం వంటి లోపాలను తాము గుర్తించినట్లు ఆర్బీఐ తెలిపింది.

### సరికొత్త రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 650 ఇదే ధర ఎంతో తెలుసా?



రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీ ఎట్టకేలకు తన క్లాసిక్ 650 బైకును లాంచ్ చేసింది. దీని ధరలు రూ. 3.37 లక్షల నుంచి రూ. 3.50 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య ఉన్నాయి. ఈ బైక్ కోసం బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. డెలివరీలు 2025 ఏప్రిల్ నుంచి మొదలవుతాయి. మొత్తం నాలుగు రంగులలో లభించే.. కొత్త రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 650 బైక్ 648 సీసీ ఇంజిన్ ద్వారా 47 హార్స్ పవర్, 52.3 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. చూడటానికి స్టాండర్డ్ మోడల్ కంటే భిన్నంగా ఉండే ఈ బైక్.. కొంత షాట్‌గన్ బైకును తలపిస్తుంది. ఫ్యూయెల్ ట్యాంక్ కెపాసిటీ 14.7 లీటర్లు. ఈ బైక్ బరువు 243 కేజీలు. కొత్త రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 650 బైక్.. సాధారణ 350 సీసీ బైకులోని ఫీచర్స్ కాకుండా, ట్రిప్పర్ నావిగేషన్ పాడ్‌తో పాటు డిజి-అనలాగ్ డిస్‌ప్లే పొందుతుంది. %ఖుదీ% ఛార్జర్ కూడా లభిస్తుంది. స్లిప్ అండ్ అసిస్ట్ క్లచ్ ఫీచర్ క్లాసిక్ 650లో ఉంటుంది. అంతే కాకుండా 2025 క్లాసిక్ 650 బైక్ 19/18 ఇంచెస్ ట్యూబ్డ్ వైర్-స్పోక్ వీల్స్ పొందుతుంది.ఖ

## మూడో కంటికి చిక్కని 'సిగ్నల్'




వాట్సాప్ మాదిరిగానే.. అమెరికాలో 'సిగ్నల్' అనే మెసేజింగ్ యాప్‌ను చాటింగ్ చేయడానికి ఉపయోగిస్తారు. తాజాగా ఈ యాప్ నుంచే యెమెన్ వైమానిక దాడులకు సంబంధించిన ప్రణాళికలు బయటకు పొక్కాయి. ఈ నేపథ్యంలో ఈ యాప్ కోసం ఆరా తీసేవాళ్లు పెరిగిపోయారు. ఇంతకీ ఈ యాప్ ఏమిటి?, దీనిని ఎవరు ప్రారంభించారు?.. అమెరికా అధ్యక్ష భవనం సిబ్బంది ఈ యాప్‌ను వినియోగించడానికి ఏమైనా ప్రత్యేకత ఉందా?.. వివరాల్లోకి వెళ్తే.. సిగ్నల్ అనేది మెసేజింగ్ యాప్. దీనిని 'మోక్సీ మార్లిన్‌స్పైక్' రూపొందించారు. సిగ్నల్ యాప్ ద్వారా టెక్ట్స్ మెసేజస్, ఫోటోలు, రికార్డ్స్ వంటివి షేర్ చేసుకోవచ్చు. వాట్సాప్ తరహాలోనే మెసేజ్ పంపిన వారు, రిసీవ్ సీగేసుకున్న వారు మాత్రమే సందేశాలను చూడగలరు. ఒక నిర్ణీత సమయం తరువాత సమాచారం కనిపించకుండా చేసే ఆప్షన్ కూడా ఇందులో ఉంది. మూడో మనిషి చూడటానికి అవకాశం లేదు. అయితే.. సిగ్నల్‌కు వాట్సాప్ కంటే అత్యంత సురక్షితమైనదనే ప్రచారం ఉంది. సురక్షితమైన యాప్ కావడంవల్లే అమెరికాలోని ఫెడరల్ అధికారులు, వైట్‌హౌజ్ సిబ్బంది దీనిని ఉపయోగిస్తుంటారు. సిగ్నల్ మెసేజింగ్ యాప్‌ను ప్రపంచవ్యాప్తంగా.. ఏడు కోట్లమంది ఉపయోగిస్తున్నట్లు(ఇప్పటిదాకా డౌన్‌లోడ్లు) గణాంకాలు చెబుతున్నాయి. దీనిని ఎక్కువ మంది ఉపయోగించడానికి ప్రధాన కారణం.. ఇది సాధారణ వాట్సాప్, మెటా మెసెంజర్ కంటే కూడా సురక్షితమైనది కావడమనే ముద్రపడిపోవడం.

లీక్ ఇలా..

యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులపై.. దాడికి సంబంధించిన వ్యూహాలను రహస్యంగా 'సిగ్నల్' యాప్ గ్రూప్‌చాట్‌లో చర్చిస్తూ 'జెఫ్రీ గోల్డ్‌బర్గ్' అనే సీనియర్ పాత్రికేయుడిని ఆ గ్రూప్‌లో చేర్చుకున్నారు. ఆ తరువాత కీలక సమాచారం లీక్ అయ్యి రచ్చ రాజేసింది.

## వరల్డ్ కప్ విజేతలకు రికార్డు ప్రైజ్‌మనీ..
# 1,000 కోట్లు ఇవ్వనున్న ఫిఫా!




అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య(ఫిఫా) కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో జరుగబోయే క్లబ్ వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను దృష్టిలో పెట్టుకొని రికార్డు ప్రైజ్‌మనీ ప్రకటించింది. టైటిల్ పోరులో గెలుపొందిన జట్టుకు 125 మిలియన్ డాలర్ల(రూ.1000 కోట్లకు పైగా) నగదు బహుమతి ఇవ్వనున్నట్టు తెలిపింది ఫిఫా. ఈ విషయాన్ని గురువారం అధ్యక్షుడు గియన్ని ఇన్‌ఫాంటినో అధికారికంగా వెల్లడించాడు. ఫిఫా వరల్డ్ కప్ విన్నర్‌కు ఇచ్చే మొత్తంతో పోల్చితే ఇది దాదాపు 10 రెట్లు అధికం కావడం విశేషం. ఈ మెగా ఈవెంట్ ద్వారా వచ్చే రూ.84వేల కోట్ల ఆదాయాన్నిపాల్గొనే అన్ని జట్లకు పంపిణీ చేస్తామని ఇన్‌ఫాంటినో తెలిపాడు. అంతేకాదు ఇకపై ప్రతి నాలుగేళ్లకు ఓసారి క్లబ్ వరల్డ్ కప్ నిర్వహిస్తామని వెల్లడించాడు. 'అమెరికా వేదికగా జూన్‌లో క్లబ్ వరల్డ్ కప్ జరుగనుంది. ఈ నేపథ్యంలో అన్ని ఫుట్‌బాల్ క్లబ్స్‌కు ఆర్థికంగా చేయూతనిచ్చేలా కీలక నిర్ణయం తీసుకున్నాం. ఈ టోర్నీ సందర్భంగా ప్రకటనలు, ఫండింగ్ రూపంలో సమకూరే ఆదాయాన్ని పోటీ పడిన 32 క్లబ్స్‌కు సమంగా పంచుతాం. అంతేకాదు విజేతలకు రికార్డు స్థాయిలో 125 మిలియన్ డాలర్లు అంటే.. రూ.1000 కోట్లకు పైగా నగదు బహుమతి అందజేయనున్నాం' అని గియనీ ఇన్‌ఫాంటినో ఓ ప్రకటనలో వివరించాడు. లియోనల్ మెస్సీ, కిలియన్ ఎంబాపే, క్రిస్టియానో రొనాల్డో వంటి స్టార్ ఆటగాళ్లు తమ క్లబ్స్ తరపున ఈ టోర్నీలో పాల్గొననున్నారు.

**11 నగరాల్లో**

ఈ ఏడాది జూన్ 15న ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. అమెరికాలోని 11 నగరాల్లోని స్టేడియాల్లో మ్యాచ్‌లు అభిమానులను అలరించనున్నాయి. నెలరోజుల పాటు జరిగే ఈ మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్ జూలై 15న జరుగనుంది. ఫిఫా వరల్డ్ కప్ మాదిరిగానే ఇకపై ప్రతి నాలుగేళ్లకు ఓసారి క్లబ్ వరల్డ్ కప్ నిర్వహించేందుకు ఫిఫా సన్నాహకాలు చేస్తోంది. అంతేకాదు ఈ టోర్నీలో మరిన్ని దేశాల క్లబ్స్‌ను భాగస్వామ్యం చేయాలని ఫిఫా భావిస్తోంది. జాతి వివక్షకు తావు లేకుండా అన్ని వర్గాల క్రీడాకారులను క్లబ్స్ వరల్డ్ కప్‌లో ఆడేలా చూడడమే తమ ఉద్దేశమని ఫిఫా అధ్యక్షుడు తెలిపాడు.


### గంభీర్‌కు షాక్.. టీమిండియా సహాయ సిబ్బందిపై వేటు..!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ముగియగానే ఇంగ్లండ్ పర్యటనలో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది టీమిండియా. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకోనుంది. టీమిండియా సహాయక సిబ్బందిని కుదించాలనే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌తో పాటు అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ కుమార్‌లను తొలగించేందుకు మొగ్గు చూపుతోందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం భారత జట్టుకు హెడ్‌కోచ్ గౌతం గంభీర్.. అతడికి సహాయకంగా అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ నైపుణ్యాలు పెంపొందించేందుకు టి. దిలీప్ కుమార్.. బౌలింగ్ కోచ్‌గా మోర్నీ మోర్కెల్ సేవలందిస్తున్నారు. అయితే.. టీమిండియాకు కోచింగ్ సిబ్బందిలో ఇంతమంది అవసరం లేదని బీసీసీఐ భావిస్తోంది. దాంతో, ఒకరిద్దరిని తప్పించేందుకు సన్నాహకా లు చేస్తుంది. ఇదే విషయమై చర్చించేందుకు కోచ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా సమావేశం కానున్నారు. ఈ మీటింగ్ అనంతరం సిబ్బంది కోతపై నిర్ణయం వెలువడనుందనే వార్తలు వినిపిస్తున్నాయి.

## స్పోర్ట్స్

### 300 సాధ్యమే.. లక్నో బ్యాటింగ్ ఆర్డర్ కూడా ప్రమాదకరమైందే




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో తమ ఆరంభ మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ అదరగొట్టింది. విధ్వంసకర బ్యాటింగ్‌కు మారుపేరుగా మారిన ఈ జట్టు.. రాజస్తాన్ రాయల్స్‌పై 286 పరుగుల స్కోరు నమోదు చేసింది. ఇక తదుపరి మ్యాచ్‌లో భాగంగా గురువారం లక్నో సూపర్ జెయింట్స్‌తో రైజర్స్ తలపడనుంది. ఈ నేపథ్యంలో సొంతమైదానం ఉప్పల్ చెలరేగి ఆడే సన్‌రైజర్స్.. 300 పరుగుల మార్కును అందుకుంటుందా? అనే చర్చ జరుగుతోంది. ఈ విషయంపై సన్‌రైజర్స్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్ జేమ్స్ ఫ్రాంక్లిన్ స్పందించాడు.

**300 సాధ్యమే..**

"ఇలా జరగదని.. నేను ఎన్నటికీ చెప్పను. ఈ సీజన్‌లో ఇప్పటికే రెండు మ్యాచ్‌లలో 230, 240 స్కోర్లు దాటాయి. కాబట్టి తాజా ఎడిషన్‌లో 300 పరుగుల మార్కు దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మా జట్టు ఈ స్కోరుకు దగ్గరగా వచ్చింది. కాబట్టి.. 300 స్కోరు అనే మాటను కొట్టిపారేయలేం" అని రైజర్స్- లక్నో మ్యాచ్‌కు ముందు ఫ్రాంక్లిన్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

**లక్నో బ్యాటింగ్ ఆర్డర్ కూడా ప్రమాదకరమైందే**

అదే విధంగా లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటింగ్ ఆర్డర్ గురించి ప్రస్తావన రాగా... "ఎల్ఎస్‌జీ బ్యాటింగ్ విభాగం ప్రమాదకరమైనది. ఆ జట్టులో టాపార్డర్ బ్యాటర్లు అద్భుతమైన ఆటగాళ్లు. వారిని ఎదుర్కోవాలంటే మూస తరహా వ్యూహాలు సరిపడవు. మేము కాస్త సృజనాత్మకంగా ఆలోచించాల్సి ఉంటుంది. వారి బ్యాటర్లను కట్టడి చేయడానికి మా బౌలింగ్ విభాగం బాగానే కష్టపడాల్సి ఉంటుంది" అని జేమ్స్ ఫ్రాంక్లిన్ చెప్పుకొచ్చాడు. కాగా కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు టీమిండియా స్టార్ మహ్మద్ షమీ, హర్షల్ పటేల్, సిమ్రన్‌జిత్ సింగ్‌లతో సన్‌రైజర్స్ పేస్ దళం పటిష్టంగా ఉంది. మరోవైపు లక్నో జట్టులో ఐడెన్ మార్క్రమ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్, కెప్టెన్ రిషభ్ పంత్, డేవిడ్ మిల్లర్ రూపంలో పవర్ హిట్టర్లు ఉన్నారు. ఇక ఐపీఎల్ తాజా ఎడిషన్‌లో తమ తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ గెలుపొందగా.. లక్నో మాత్రం పరాజయాన్ని చవిచూసింది. విశాఖపట్నంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన పోరులో ఒక్క వికెట్ తేడాతో పరాజయం పాలైంది.


ఐపీఎల్-2025లో సన్‌రైజర్స్ జట్టు

ట్రవిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), సిమర్‌జీత్ సింగ్, హర్షల్ పటేల్, మహ్మద్ షమీ, సచిన్ బేబి, జయదేవ్ ఉనాద్కట్, జీషన్ అన్సారీ, ఆడం జంపా, వియాన్ ముల్డర్, రాహుల్ చహర్, కమిందు మెండిస్, అథర్వ టైడే, ఈషన్ మలింగ



# యాక్షన్ థ్రిల్లర్‌గా మమ్ముట్టి 'బజూక' ట్రైలర్

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి చాలా రోజుల తర్వాత మళ్లీ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బజూక' ఈ సినిమాకు దీనో డెన్నిస్ దర్శకత్వం వహిస్తుండగా.. థియేటర్ ఆఫ్ డ్రీమ్స్, వై నాట్ స్టూడియోస్ బ్యానర్లపై డేవిన్ కురియకోస్, జిను వి అబ్రహం, విక్రమ్ మెహ్రా, సిద్ధార్థ్ ఆనంద్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను చూస్తే ఇది సీరియల్ కిల్లర్‌ను చేధించే కథాంశంతో రాబోతున్నట్లు తెలుస్తుంది. ట్రైలర్‌లో మమ్ముట్టి స్టైలిష్ లుక్‌లో, తీవ్రమైన





# వ్యాపారవేత్త కూతురితో ప్రభాస్ పెళ్లి?

టాలీవుడ్ యంగ్ రెబల్ స్టార్ పెళ్లి గురించి ఎప్పటి నుంచో చర్చ నడుస్తోంది. ఇప్పటికే ప్రభాస్ పెళ్లి గురించి చాలాసార్లు వార్తలొచ్చాయి. కానీ అవన్నీ కేవలం రూమర్స్‌గానే మిగిలిపోయాయి. కొన్ని నెలల గ్యాప్ తర్వాత మళ్లీ ప్రభాస్ పెళ్లి గురించి మొదలైంది. త్వరలోనే ఆయన ఓ ఇంటివాడు కాబోతున్నారని నెట్టింట తెగ వైరలవుతోంది. అంతేకాదు రెబల్ స్టార్ పెద్దమ్మ శ్యామలా దేవి అప్పుడే పెళ్లి పనులతో బిజీగా ఉన్నారని టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ అన్న పెళ్లి కోసం ఎంతోమంది ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే మరోసారి ప్రభాస్ పెళ్లి వార్తల నేపథ్యంలో తాజాగా ఆయన టీమ్ స్పందించింది. ప్రభాస్ మ్యారేజ్ గురించి వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలేనని కొట్టి పారేశారు. ఓ బిజినెస్‌మెన్ కుమార్తెను పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఈ వార్తలపై ఆయన టీమ్‌ను సంప్రదించగా.. ఎలాంటి ఊహాగానాలు నమ్మవద్దని రెబల్ స్టార్ అభిమానులకు సూచించారు. గతంలో ప్రభాస్ పెళ్లి గురించిన వచ్చిన రూమర్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి. అతను తన బాహుబలి నటి అనుష్క శెట్టితో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడని చాలాసార్లు రూమర్స్ వినిపించాయి. ఆ తర్వాత ఈ వార్తలను నటీనటులిద్దరూ ఖండించారు. తాము మంచి స్నేహితులమని క్లారిటీ ఇచ్చారు. ఇక సినిమాల విషయానికొస్తే ప్రభాస్ ప్రస్తుతం దర్శకుడు మారుతీ దర్శకత్వంలో ది రాజా సాబ్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదల కావాల్సి ఉండగా.. వాయిదా పడింది. ఆ తర్వాత దర్శకుడు హను రాఘవపూడి డైరెక్షన్‌లో ఫౌజీ, సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి – 2, ప్రశాంత్ నీల్‌తో సలార్ 2: శౌర్యంగ పర్వం సినిమాలను చేయనున్నారు.ఖ



# లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ వార్నింగ్స్‌పై 'సల్మాన్ ఖాన్' రియాక్షన్

తనకు వస్తున్న హత్య బెదిరింపుల గురించి బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ స్పందించారు. తను నటించిన కొత్త సినిమా సికిందర్ ప్రమోషన్స్‌లో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొంత కాలంగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి చంపేస్తామని సల్మాన్‌కు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. ఆయన ఇంటి ముందు వారు కాల్పులు కూడా జరిపారు. ఎదోరోజు ఆయనపై తప్పకుండా పగ తీర్చుకుంటామని వారు గట్టిగానే హెచ్చిరించారు. అయితే, తాజాగా ఈ బెదిరింపులపై సల్మాన్ స్పందించారు. సినిమా షూటింగ్స్ వల్ల ఎప్పుడూ కూడా సల్మాన్ చాలా ప్రయాణాలు చేస్తుంటారు. ఈ క్రమంలో ఆయనకు ప్రభుత్వం కూడా గట్టిగానే భద్రత కల్పించింది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరికలపై ఆయన ఇలా స్పందించారు. 'నేను ఎక్కువగా దేవుడిని నమ్ముతాను. నా జీవితం ఆయన చేతుల్లోనే ఉంది. ఆయుష్షు ఎంత వరకు ఆ దేవుడు ఇచ్చాడో అంత వరకు మాత్రమే జీవిస్తాను. ఇదంతా దేవుడి ఇష్టం.  గట్టి భద్రత కల్పించారు. ఒక్కోసారి ఇది కూడా పెను సవాలుగా అనిపిస్తుంది. ఏదేమైనా ఆందోళనగా ఉన్నప్పటికీ మన చేతిలో ఏమీ ఉండదు.' అని ఆయన అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో సికిందర్ చిత్రాన్ని  దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించారు. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. రంజాన్, ఉగాది సందర్భంగా మార్చి  30న థియేటర్స్‌లోకి రానుంది. 2023లో విడుదలైన 'టైగర్ 3' తర్వాత సల్మాన్ నటించిన సినిమా ఇదే కావడంతో ఆయన ఫ్యాన్స్ సికిందర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వస్తోన్న తరుణంలో సికిందర్ పబ్లిక్ ఈవెంట్స్‌లలో ఆయన పాల్గొనడం లేదు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed  at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli  Pin co.505172  State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com